TIMES OF VARTHA (29-02-24)RRR_times of varha main (13-2).qxd 2/29/2024 6:14 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ |గురువారం, 29 - ఫిబ్రవరి - 2024| సంపుటి : 16| సంచిక : 235| పేజీలు 10 | వెల : 6/-

హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

- హైరైజ్ అనుమతులపై కీలక ఫైళ్లు స్వాధీనం
- ఫైళ్లను సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి28 : హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు కలకలం రేపుతున్నాయి. హెచ్ఎండీఏ కార్యాలయంలో బుధవారం ఉదయం నుంచి విజిలెన్స్ సోదాలు కొనసాగాయి. 50 మంది స్పెషల్ టీమ్‌తో సోదాలు చేపట్టారు. గత ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన ఫైల్స్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైత్రీవనం నాలుగో అంతస్తులో ఉన్న అన్ని ఫైల్స్‌ను విజిలెన్స్ సీజ్ చేసింది. అంతేకాకుండా.. స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని ఏడో అంతస్తులో కూడా తనిఖీలు చేస్తున్నారు. అరెస్ట్ వారెంట్‌తో వెళ్లిన విజిలెన్స్ నిఘా టీం.. హెచ్ఎండీఏ ఇద్దరు డైరెక్టర్లు గతంలో అనుమతించిన ఫైల్స్‌పై ఆరా తీశారు. ఆన్‌లైన్ డేటా నుంచి చెరువులు మాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నాలుగు రోజుల క్రితమే దాడులు జరుగుతాయని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులను ముందే

మిగతా 8లో..

రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ హవా..

- క్రాస్ ఓటింగ్‌తో ఖంగుతిన్న ప్రతిపక్షాలు
- 10 స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28 : దేశవ్యాప్తంగా 15 స్థానాలకు మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ 10 స్థానాలను కైవసం చేసుకుంది. మిగిలిన ఐదింటిలో కాంగ్రెస్‌కు 3, సమాజ్ వాదిపార్టీకి 2 స్థానాలు లభించాయి. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగి ఫలితాలు తారుమారు అయ్యాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్ కౌంటింగ్ ప్రక్రియలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇక్కడి ఫలితం టై కావడంతో ఎన్నికల అధికారులు డ్రా తీశారు. ఈ డ్రాలో బీజేపీ అభ్యర్థిని విజయం వరించడంతో కాంగ్రెస్ ఖంగుతింది. ఈ ఓటమి ఆపార్టీ అధికార పీఠానికి ఎసరు పెట్టే అవకాశం లేకపోలేదు. ఇక యూపీలో 10 స్థానాలకుగాను 8 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగా సమాజ్ వాదీ పార్టీ 2 స్థానాలలో విజయం సాధించింది. ఇక్కడ కూడా క్రాస్ ఓటింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. కర్ణాటక మినహా, యూపీ, హిమాచల్‌ప్రదేశ్‌లలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పెద్దెత్తున జరిగింది. బీజేపీ ఎత్తుగడల ముందు

మిగతా 8లో..

మేడిగడ్డకు కెసిఆర్ కూడా వెళ్లాలి

- కుంగిన తీరుపై ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచన

వివరాలు 8లో..

మోడీ తెలంగాణ పర్యటన ఖరారు

హైదరాబాద్,ఫిబ్రవరి28 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు అయ్యింది. రెండ్రోజుల పాటు ఇక్కడ పర్యటిస్తారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. మార్చి 4, 5వ తేదీల్లో ప్రధాని మోదీ రెండు రోజులపాటు రాష్ట్రంలో పర్య టించనున్నారు. 4వ తేదీన మోదీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు రానున్నారు. అక్కడి నుంచి నేరుగా అదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తారు. అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాప చేయనున్నారు.

తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

9లో..

- ఆదిలాబాద్‌లో ప్రమాదానికి గురైన విద్యార్థి
- నిముషం ఆలస్యం..కొందరికి నిరాకరణ

కేంద్రానికి లొంగిపోయిన జగన్

8లో..

- రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు
- చంద్రబాబును తొంగదీసుకునే యత్నాలు
- దర్యాప్తు సంస్థలతో కేంద్రం దాడులు దారుణం
- సిపిఐ నేత నారాయణ ఘాటు విమర్శలు

ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన



- శాస్త్రవేత్తలను డిఎంకె గౌరవించడం లేదని ఆగ్రహం

చెన్నై,ఫిబ్రవరి28 : తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో ఇస్రో లాంచ్ ప్యాడ్ కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారంనాడు శంకుస్థాపన చేశారు. అయితే, అనూహ్యంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం కోసం డీఎంకే ప్రభుత్వం ఇచ్చిన 'ఇస్రో' యాడ్ తీవ్ర దుమారం రేపింది. ప్రధాని మోదీ సహా, బీజేపీ నేతలు డీఎంకేను తప్పుపట్టగా, తూత్తుకుడి ఎంపీ కనిమొళి సొంత పార్టీని సమర్ధించారు. ఇస్రో సెకెండ్ ల్యాంచ్ ప్యాడ్ శంకుస్థాపన సందర్భంగా తమిళనాడు పశు సంవర్ధక శాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్థానిక పత్రికలకు ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి మోదీ, తమిళనాడు సీఎం స్టాలిన్, ఇతర డీఎంకే నేతలతో పాటు చైనా జాతీయ జెండాతో ఉన్న రాకెట్ కనిపించడంతో దుమారం రేగింది. దీనిపై బీజేపీ చీఫ్ అన్నామలై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే నిబద్ధత, దేశ సౌరభౌమత్వం విస్మరణను ఇది తలపిస్తోందని, గత తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు డీఎంకే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మిగతా 8లో..

ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో అవకతవకలు

- విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్
- రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్‌లను కలిపేలా రేడియల్ రోడ్స్
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌పై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి28 : ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో ఎక్కువ ఆలస్యం చేయకుండా.. వీలైనంత వెంటనే పూర్తి వివరాలు సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. సీబీఐ లేదా అదే స్థాయి దర్యాప్తు సంస్థకు రిపోర్ట్ ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని యోచిస్తున్నట్టు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్‌పై హెచ్ఎండీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండిఎ పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. వీటికి కు అనుసంధానంగా.. రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-02-2024

ఎడపల్లి మండలంలో ఘనంగా నేషనల్ సైన్స్ డే..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ఉన్నత పాఠశాల ల్లో నేషనల్ సైన్స్ డే పురస్కరించుకుని బుధవారం విద్యార్థులు ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించారు. సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ప్రభుత్వం ప్రతీ ఏటా ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపు కోవాలని నిర్ణయించిందని పలువురు హెడ్మాస్టర్ లు తెలిపారు. సర్ సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతీ విద్యార్థి విజ్ఞాన శాస్త్రంలో జ్ఞానాన్ని సంపాదించి పేరు ప్రతిష్టలు పొందాల న్నారు. ఈమేరకు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సైన్స్ ప్రాజెక్ట్ లను పలువురు పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈమేరకు ఆయా స్కూళ్లలో సరస్వతీ దేవి, సర్ సివి రామన్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూళ్ల ప్రధానో పాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మూగ జీవాల సంక్షేమానికి కృషి చేయాలి

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మూగ జీవాల పట్ల ప్రతిఒక్కరు ప్రేమపూర్వకంగా వ్యవహరి స్తూ, వాటి సంక్షేమానికి తమవంతు బాధ్యతగా కృషి చేయాల ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం అదనపు కలెక్టర్ నేతృత్వంలో జిల్లా జంతు సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జంతువుల సంరక్షణ కోసం కమిటీ చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. జంతు ప్రేమికులు వాటి సంరక్షణ చర్యల కోసం జిల్లా కమిటీకి విరాళాలు అందించ వచ్చని తెలిపారు. విరాళాలు అందించదల్చిన వారు పశు సంవర్ధక శాఖ కార్యాలయ అధికారులను సంప్రదించాలని సూచించారు. కాగా, ఆయా ప్రాంతాలలో కుక్కల బెడద వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, పలు సందర్భాల్లో కుక్కల దాడి ఘటనలు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ పట్టణాలలో, గ్రామ పంచాయతీల పరిధిలో కుక్కల సంతతిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులు, వీధులలో పశువులను విడిచిపెడుతుండడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. పశువుల యజమానులు, వాటి పెంపకందారులు పశువులను రోడ్లపై వదలకూడదని హితవు పలికారు. రోడ్లపై సంచరించే పశువుల సంరక్షణకు కోసం ప్రత్యేకంగా సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాల బహూకరణ

కాగా, జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో నెగ్గిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రశంసా పత్రాలు, మెమొంటోలను బహూకరించారు. విద్యార్థినీ విద్యా ర్థులు జంతు సంక్షేమం పట్ల అవగాహన పెంపొందించుకొని ఇతరులకు కూడా తెలియజేస్తూ మూగజీవాల పట్ల ప్రేమ, దయ కలిగి ఉండాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వి జగన్నాథ చారి, సహాయ సంచాలకులు డాక్టర్ బలీగ్ అహ్మద్, డాక్టర్ బసవ రెడ్డి, జిల్లా జంతు సంక్షేమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్శిటీనీ సందర్శించిన ఆకునురి మురళి

తెలంగాణ ప్రజాస్వామ్య వేదిక నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీ నీ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునురి మురళి, తెలంగాణ ప్రజాస్వామ్య వేదిక నాయకులు సందర్శించారు. యూనివర్సిటీలో ఉన్న సదుపాయాలను ప్రొఫెసర్ పున్న బసవయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆకునురి మురళి, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ప్రొఫెసర్ పద్మజ శా మాట్లాడుతూ యూనివర్సిటీ నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయల్సిన అవసరం ఉ ందన్నారు. నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ లో అన్ని కోర్సులను, రెగ్యులర్ ఫ్యాకల్టీ నీ అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీల అభివృద్ధి కొరకు ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేయాలని అన్నారు. దేశంలో విపత్కర పరిస్థితులు ఉన్నాయని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్య, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది అన్నారు. బీజేపీ అవలంబిస్తున్న విధానాల వల్ల నిరుద్యోగం పెరుగుతుంది అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య అందడం లేదన్నారు. ఫేక్ న్యూస్ ద్వారా ప్రజలను మభ్య పెడుతుంది అన్నారు. విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై అవగాహన కల్పించేందుకు మార్చ్ 12న సదస్సు నిర్వహిస్తూన్నము అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జనయ్య, జాగో తెలంగాణ నాయకురాలు నిర్మల, అసిస్టెంట్ ప్రొఫెసర్ పున్నయ్య, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, తే.యు పి.డి.ఎస్.యూ నాయకులు రవీందర్, అక్షయ్, హన్మండ్లు తదితరులు ఉన్నారు.

కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ బిజినెస్

నలుగురు వ్యక్తుల ముఠా అరెస్ట్

హైదరాబాద్,ఫిబ్రవరి28 : హైదరాబాద్‌లో అల్లం వెల్లుల్లి పేస్ట్ కల్తీ దందా జోరుగా సాగుతోంది. కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తయారు చేసి అమ్ముతున్న ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. దక్కన్ ట్రేడర్స్ పేరుతో ఉప్పర్ పల్లిలో కల్తీ జింజర్ పేస్ట్ తయారు చేస్తుంది ముఠా. బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాటిగడ్డ కేంద్రంగా స్టోర్ చేసి అమ్ముతున్నారు. ఈ దందా చేస్తున్న నలుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.. వీరి నుంచి 700 కిలోల కల్తీ పేస్ట్, 625 కేజీల నాసిరకం వెల్లుల్లి, 100 కిలోల నాసిరకం అల్లం, కెమికల్స్ ను సీజ్ చేశారు. పట్టుబడిన ఈ కల్తీ జింజర్ పేస్ట్ విలువ ఐదు లక్షల ఉంటుందని పోలీసులు తెలిపారు. బేగంబజారులోని రెండు దుకాణాలపై కూడా పోలీసులు దాడులు చేశారు. పెద్ద మొత్తంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ లభ్యమైంది.

10వేల మంది మహిళలకు స్వీయరక్షణ శిక్షణ

కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మహిళలకు ఆత్మరక్షణ కోసం శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల ప్రారంభించారు. మార్చ్ 2న గిరిరాజ్ కాలేజీ నిజామాబాద్ లో జరిగే ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు కోసం 10వేల మంది మహిళలతో తైక్వాండో ద్వారా మహిళలకు ఆత్మరక్షణ కోసం క్షుణ్ణంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. మార్చ్ 2న మహిళా సోదరిమణులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సంగెనివార్, నిజామాబాద్ ఎ.సి.పి ఎల్. రాజావెంకట్ రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ రమేష్, తైక్వాండో కార్యదర్శి కె. మనోజ్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది, ఫారెస్ట్ శాఖ సిబ్బంది, హెల్త్ డిపార్టుమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణతో అనేక రంగాల్లో రానించవచ్చు..

మాజీ ఎంపీపీ గంగాశంకర్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

శిక్షణతో అనేక రంగాలలో రాణించవచ్చని, యువతీ యువకులు వారివారి స్థాయిలో విద్యను అభ్యసించినప్పటికీ ఉ ద్యోగాలు సంపాదించలేక తనలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి స్వయం ఉపాధికి దూరం అవ్వడం యొక్క ముఖ్య కారణం శిక్షణ లేకపోవడమేనని బోధన్ మాజీ ఎంపీపీ గంగా శంకర్,వివిధ ఫౌండేషన్ ల ప్రతినిధులు అన్నారు. బుధవారం బోధన్ మండలం పెంటాకాలన్ గ్రామంలో నిరుద్యోగ యువతీ యువకులకు మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ కుమార్ సహకారంతో ప్రతిమా ఫౌండేషన్,జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్,టాటా స్ట్రైవ్ ఎక్స్ టెన్షన్ సెంటర్ వారి సౌజన్యంతో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కేంద్రాలలో వివిధ రకాల పనులపై శిక్షణను ఇస్తూ ఉపాధి అవకాశాలను సైతం కల్పించ నున్నట్లు వారు స్పష్టం చేశారు. శిక్షణ పొందే సమయంలో ఉ చిత భోజనంతో పాటు నివాసం కల్పించడం జరుగుతుందని వారు వెల్లడించారు. నైపుణ్యం ఉ న్నప్పుడే ఎలాంటి పనై నా సునాయాసంగా చేసి ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. శిక్షణ లేకపోవడం వలననే రాష్ట్రంలో నిరుద్యోగతను పెంచి పోషిస్తున్నారని. తెలిపారు. ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకో వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తల్వెద రమణ, పెంటా కాలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,జిఎంఆర్ ఇంచార్జ్ మహేష్,టాటా స్ట్రై రాజశేఖర్, ప్రతిమ ఫౌండేషన్ కౌశిక్, గీతారెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి రేఖ, అడెలీ, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం

గైర్హాజరైన 795 మంది విద్యార్థులు, ఒకరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు

పరీక్ష కేంద్రాలను విసిట్ చేసిన డిఐఈఓ రఘురాజ్, పరీక్షల నిర్వాహన కమిటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

నిజామాబాద్ జిల్లాలో ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభ మయ్యాయి. ఈ పరీక్షలలో ఒక విద్యార్థి పైన మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు అయ్యింది. మొత్తం 795 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజర్ అయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ తెలియజేశారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 48 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశామని తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి నిజామాబాద్ పట్టణంలో తొమ్మిది పరీక్ష కేంద్రాలను పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, రజియుద్దిన్ అస్లాం, దేవరాం 5 పరీక్ష కేంద్రాలను, హై పవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో ఆరు పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్లు 20 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. నవిపేట మోడల్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఒక విద్యార్థి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు అయినట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉ ర్దూ, అరబిక్ భాషలలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 19,117 మంది విద్యార్థులకు గాను 795 మంది విద్యార్థులు గైర్ హాజరు కాగా 18, 322 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో జనరల్ 16,717 మంది విద్యార్థులకు గాను 609 మంది విద్యార్థులు గైర్ హాజరు కాగా 16,108 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ 2,400 మంది విద్యార్థులకు గాను 186 మంది విద్యార్థులు గైర్ హాజరు కాగా 2,214 మంది విద్యార్థులు హాజరయ్యారు.

దివ్యాంగులు సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించడం అభినందనీయం

భారత శాస్త్రజ్ఞుల ఆవిష్కరణలతో దేశం సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతుంది

జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు

స్నేహ సొసైటీలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దివ్యాంగులు సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించి ప్రయోగాత్మకంగా వివరించడం అభినందనీయమని, భారతదేశంలోని శాస్త్రజ్ఞులు తమ ఆవిష్కరణలను దేశ ప్రజల ఉపయోగాలు చేపట్టినట్లయితే మన దేశానికి మేలు కలుగుతుందని అంతేకాకుండా భారతదేశం సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతుందని నోబుల్ పురస్కార గ్రహీత సివి రామన్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్రావు అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ తో ఆయన నోబుల్ బహుమతి పొందాడని అన్నారు. రామన్ భావించిన విధంగా ఆవిష్కరణలు చేపట్టి నోముల్ బహుమతి పొందాలని గుర్తు చేశారు. అయితే దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగులు సైన్స్ ప్రాజెక్టులను చేపట్టి వివిధ అంశాలలో ప్రయోగాత్మకంగా వివరించడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా అంద విద్యార్థులు చేపట్టిన నీటి శుద్ధికరణ ప్రయోగం, విత్తనాలు మొలకెత్తి విధానం, దానికి సంబంధించిన ప్రయోగం, గ్రహణాలు ఏర్పడే విధానం, వాయువు ద్వారా విద్యుత్తును తయారు చేసుకునే విధానం వంటి ఎన్నో ప్రయోగాత్మక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. అయితే రాబోయే రోజుల్లో అంధ విద్యార్థులు, సిబ్బంది అన్ని ప్రయోగాలు చేపట్టి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వీరందరూ అబ్దుల్ కలాం అడుగుజాడలలో నడవడం, సమాజసేవ అంటే చాలా మక్కువ అని స్నేహ సొసైటీ నిర్వహించే సమాజ సేవా కార్యక్రమాలను ఎంతో ఆకట్టుకుంటున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అందుకోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ యాజమాన్యానికి, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మాట్లాడుతూ తన 35 సంవత్సరాల కెరీర్ లో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో ఎన్నో దివ్యాంగుల పాఠశాలలో సందర్శించి ప్రయోగాలు చేయడం ఎక్కడ చూడలేదన్నారు. అలాంటిది స్నేహ సొసైటీలో అంద విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు చేయడం చూసే భాగ్యం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అంద విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు చేయడమే కాకుండా వాటి గురించి వివరించడం వారికి దానిపై ఉన్న అవగాహన పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ద్వారా దివ్యాంగులకు అందవలసిన పథకాలను వారికి అందజేస్తానని తెలిపారు. అంద విద్యార్థులు భవిష్యత్తులో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా హాజరైన సైన్స్ అధికారి గంగా కిషన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని, సాంకేతిక నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడమే జాతీయ సైన్స్ ముఖ్య ఉద్దేశం అని, సివి రామన్ చేసిన ఇన్నోవేషన్ ప్రయోగించుకుని కొత్త ఆవిష్కరణలను చేయాలన్నారు. జాతీయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు నర్రా రామారావు, రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత డి. విజయనంద రావు పాల్గొని సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అంతకుముందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అందుల పాఠశాల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. అదేవిధంగా అంద విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ ప్రయోగాలు అతిథులను, విద్యార్థులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా దివ్యాంగులకు సైన్స్ ఫెయిర్ పై అవగాహన కల్పిస్తూ వారు ప్రయోగాలు చేసే విధంగా ప్రోత్సహించిన స్నేహ సొసైటీ నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు వీరేశం, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ప్రభుత్వ పాఠశాల దుబ్బ హై స్కూల్, ప్రభుత్వ పాఠశాల చంద్రశేఖర్ కాలనీ, సెయింట్ పాల్స్ హై స్కూల్, వివేకానంద హై స్కూల్, స్నేహ సొసైటీ అందుల పాఠశాల విద్యార్థులు, మానసిక వికలాంగ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-02-2024

ఎన్నికల బూటకంలో భాగమే కాంగ్రెస్ హామీలు...

నెరవేరని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారు...

మహిళల ఆత్మగౌరవం కాపాడుతుంది మోదీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అంతా ఎన్నికల భూటకమని, ఎన్నికలలో ఇచ్చిన 66 హామీలపై చర్చకు సిద్ధామా అని ముఖ్యమంత్రి రేవంత్ కు సవాల్ విసిరారు. దేశంలో 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవం కాపాడుతున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని కొనియాడారు. బుధవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీం క్లస్టర్ విజయ సంకల్ప యాత్ర బహిరంగ సభ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్, గౌరవ అతిథులుగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ కోశాధికారి పైడి రాకేష్ రెడ్డి లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడారు. కష్టపడి ఇష్టంగా తెచ్చుకున్న తెలంగాణ కొందరికె పరిమితం అయింది. కేసీఆర్ పాలనలో రైతులు ఎన్నో నష్టాలు,కష్టాలు పడ్డారు. హామీలు ఇచ్చి మరిచిన కేసీఆర్ ను ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. పార్లమెంట్ లో సీట్ల కోసం నెరవేరని హామీలు ఇస్తున్నాడు కేసీఆర్. కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకపోతే తెలంగాణలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. నెరవేరని 66 హామీల పై బిజెపి పోరాడుతది. ఆనింటిలో నెంబర్ వన్ అన్నా కేసీఆర్ నిరుద్యోగ భృతి,లక్ష రుణమహి ఇవ్వకుండా మోసం చేసిండు. రేవంత్ రెడ్డి మాటలు ప్రజలు నమ్మరు. రైతాంగానికి ఇచ్చిన మాట రుణమాఫీ చేసే సత్తా లేదు. 66 హామీల మీద ఎక్కడ చర్చ పెట్టిన మాట్లాడటానికి నేను రెడీ. 10 సంవత్సర కాలంలో కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ లు కట్టిస్తానని మోసం చేసిండు. 4కోట్ల ప్రజలకు మోదీ ఇండ్లు కట్టించిండు. మోదీ పేదింటి బిడ్డ అని అన్నారు. మరుగుదొడ్లు నిర్మించి 12 కోట్ల మంది అడబిడ్డల ఆత్మా గౌరవాన్ని కాపాడింది మోదీ. రాష్ట్రంలో వచ్చే డబ్బులు కేంద్రానీవే. కేంద్రం ఇచ్చే డబ్బులతోనే గ్రామాలు అభివృద్ధి అవుతున్నాయి. ప్రపంచం మొత్తం నరేంద్ర మోదీ వైపు చూస్తోంది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు నర్సింహా రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, ఉపాధ్యక్షుడు సంతోష్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు సైకిళ్ళు అందజేసిన రోటరీ క్లబ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయం లో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు సైకిళ్లను అందజేయడం జరిగినదని అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ సంయుక్తంగా వెల్జన్ సంస్థ సహకారంతో గ్రామాలలో చదువు కునే దూర ప్రాంత అమ్మాయిలను గుర్తించి వారికి అందజేయడం జరిగినదన్నారు. ఈ విద్యార్థులు ఐలాపూర్, ముబారక్ నగర్ కు చెందిన పాఠశాల విద్యార్థినిలు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు ప్రముఖ హోటల్ నిర్వాహకులు డి. నరసింహ రెడ్డి హాజీరై విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ రోటరీ సంస్థ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు మహిళా సాధికారికంగా భాగంగా అమ్మాయిలను చదువుకు దూరంగా ఉండకూడదు అనే ఉద్దేశంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం వెంజన్ సంస్థ వారు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతం ఉత్తర ఆంధ్ర ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారని, అమ్మాయిలు ఈ సైకిల్ లను జాగ్రత్తగా వినియోగించుకొని చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రసన్న కుమారి, బాబురావు, జితేంద్ర మలాని, గోపాల్ సోనీ, రాజ్కుమార్ సుబేదార్, ధన్పాల్ శ్రీనివాస్, జ్ఞాన ప్రకాష్, జుగల్ సోనీ, పార్సీ రాజేశ్వర్, గోవింద్ ఝూవార్ పాఠశాలల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలి

సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం .

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మార్చి 4న ఖమ్మంలో జరిగే సిపిఐ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. బుధవారం చింతకాని సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో రాసాల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన చింతకాని మండలం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 4న ఖమ్మం ఎంబి గార్డెన్స్ లో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అనుసరించే రాజకీయ విధానంపై పార్టీ నిర్ణయం తీసుకోనుందని ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ కౌన్సిల్ సభ్యులు, గ్రామ కార్యదర్శులు , ప్రజాసంఘాల ప్రతినిధులు నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొననున్న సమావేశంలో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ,కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, తోట రామాంజనేయులు,మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పగిడిపల్లి ఏసు ,కూచిపూడి రవి, అబ్బూరి మహేష్, మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాల్ రావు, మండల కార్యవర్గ సభ్యులు వెంకట నరసయ్య ,మార్గం శ్రీను,యాదగిరి,అజయ్ కుమార్,జానకిరాములు,కృష్ణ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీ.ఐ.ఎస్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిత్య జీవితంలో మనం వినియోగించే వస్తువుల నాణ్యత, ప్రామాణికతను నిర్ధారించే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీ.ఐ.ఎస్) గురించి ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో బుధవారం బీ.ఐ.ఎస్ పనితీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వస్తువుల నాణ్యతను ఎలా గుర్తించడం, నకిలీ వస్తువులను గుర్తించిన సందర్భాలలో ఎవరికి ఫిర్యాదు చేయాలి తదితర అంశాలపై కలెక్టరేట్ లోని అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. హైదరాబాద్ నుంచి హాజరైన బీ.ఎస్.ఐ సంస్థ సైంటిస్ట్ సరిత బీ.ఐ.ఎస్ పనితీరును వివరిస్తూ, అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ., ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో వినియోగించే వస్తువుల నాణ్యత, మన్నికను తెలుసుకునేందుకు బీ.ఎస్.ఐ ద్వారా నిర్ధారించే అంశాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. కాగా, బీ.ఐ.ఎస్ కేర్ యాప్ ను వినియోగదారులు డౌన్లోడ్ చేసుకోవాలని సైంటిస్ట్ సరిత సూచించారు. దీని ద్వారా ఐ.ఎస్.ఐ మార్క్ కలిగిన ఉత్పత్తుల ప్రామాణికతను పరిశీలన చేసుకోవడంతో పాటు లైసెన్స్ గడువు, లైసెన్సుదారుని వివరాలు తదితర వాటి గురించి తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా ఏదైనా వస్తు ఉత్పత్తికి సంబంధించిన భారతీయ ప్రమాణాలు, లైసెన్సులు, ప్రయోగశాలలు వివరాలను కూడా పొందవచ్చని తెలిపారు. తప్పని సరిగా ఐ.ఎస్.ఐ మార్క్ ఉండాల్సిన వస్తు ఉత్పత్తుల గురించి, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ప్రామాణికతను తనిఖీ చేసేందుకు, నాణ్యతా లోపాలపై ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. ఈ సదస్సులో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌ను కలిసిన రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, బోధన్ కాంగ్రెస్ నాయకుడు దొడ్ల రవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాద్ నగరంలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అనిల్ కుమార్ యాదవ్ ను రవీందర్ రెడ్డి కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు.

విజయ సంకల్ప బస్సు యాత్ర భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ గ్రౌండ్ లో జరగబోయే విజయ సంకల్ప ముగింపు భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అదే విధంగా ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులు గా కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరి, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, ఇందూరు పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, బీజేపీ రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని, దేశం కోసం మోదీ... మోదీ కోసం మనం అనే నినాదంతో నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ పెద్ద ఎత్తున్న పాల్గొని సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ నాగులమీరాని కలిసిన సిపిఐ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని ఎస్ఐ షేక్ నాగులమీరా ని సిపిఐ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మంగల్ పహాడ్ లో బాలత్రిపుర సుందరిదేవి ఆలయ వార్షికోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగల్పహాడ్ గ్రామంలో గల బాలా త్రిపుర సుందరి దేవి ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంగి రాములు మహరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈమేరకు ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించారు.ఆలయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నుండి ప్రారంభం కాగా బుధవారం ముగిసాయి.ఈసందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ పంచామృత ఫలరసాలతో అభిషేకం,అమ్మవారికి విశేషాలంకరణ ధ్వజారోహణం నిర్వహించారు. మండప దేవత ఆరాధన కలశాభిషేకం,లలితా హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మంగి రాములు మహరాజ్ మాట్లాడుతూ... సనాతన కాలంలోని ఆలయాన్ని పునర్నిర్మానం చేపట్టడం అభినందనీయమని ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. ఏటా ఆలయ వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్ ఎంపీటీసీ వనజనాగరాజు, నాయకులు బిల్లా రామ్మోహన్ మాజీ సర్పంచ్ హన్మాండ్లు,ఆలయ కమిటీ చైర్మన్ సిహెచ్ రాజేందర్, వైస్ చైర్మన్ మాణిక్యాల సురేష్ గౌడ్, క్యాషియర్ లింగారెడ్డి, దేగాం అబ్బయ్య,భూషణ్, శంకర్, సుంకరి గంగాధర్,గడ్డం గంగాధర్, ఐలగౌడ్,గంగాధర్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో అంబరానంటిన సైన్స్ సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో జరిగినటువంటి సైన్స్ సంబరాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి వివిధ రకాల ఎక్స్పరిమెంట్స్ అయినా హ్యూమన్ రెస్పిరేటరీ సిస్టం, ఫుడ్ న్యూట్రియన్స్, హ్యూమన్ హార్ట్, వాటర్ ప్యూరిఫికేషన్, గ్రాస్ కట్టర్ ,వాక్యం క్లీనర్ ,ఎయిర్ ప్రెజర్ పంప్ ,ఎడిషన్ వర్క్ ,మోడల్ ఫస్ట్ ఎయిడ్ కిట్, మేకింగ్ ఆఫ్ మస్కిటో రిమూవింగ్,మైక్రోస్కోప్, సోలార్ సిస్టం, డే అండ్ నైట్ వర్కింగ్, నెర్వసిల్స్, ఫొటో సింథసిస్, ఇండియన్ కరెన్సీ ,హ్యూమన్ కిడ్నీ, వాటర్ యూజెస్ ,ఫెస్టివల్స్, బ్లడ్ గ్రూప్ ఇన్ టెస్ట్, చైల్డ్ బర్త్ .ఇంకా ఎన్నో ఆకృతులతో ఆకట్టుకోవటం జరిగినది.

వైభవంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట మహెూత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త- బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో నూతన నవగ్రహాల ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట వేడుకలలో ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణాల నడుమ పుణ్యాహవాచనం, సర్వతో బ్రహ్మాది మండల దేవత, నవగ్రహ మండప దేవత జలాధివాసము, పుష్పాదివాసము, ఫలాదివాసము, వ్యాసయుక్త కలన్యాసం, నవగ్రహ హెూమం, హారతి మంత్రపుష్పం, ప్రత్యేక పూజలు చేశారు. మండపదాత అకౌంటెంట్ శ్రీనివాస్, విగ్రహ దాతలు భూలక్ష్మి, ఓంకార్, తేళ్ల కిరణ్ కుమార్, మోచి రమేష్, టీకాలే ప్రభాకర్, పార్శి శ్రీధర్ గుప్తా, మహేందర్ రెడ్డి, లయ, నాగరాజు గుప్తాలు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు వ్యాపారి జహంగీర్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అంకు సంధ్య దాము, దేవాదాయ, ధర్మాశాఖ అధికారులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ పై చర్యలకు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలోని సిబ్బందిని అసరాని మాటలు అన్నందుకు, మాజీ కౌన్సిలర్ పై చర్యలు తీసుకోవాలని బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న ఇన్చార్జి ఆర్ఐ బాబు, బిల్ కలెక్టర్ ప్రవీణ్ కుమార్, అటెండర్ అవేదిను మాజీ కౌన్సిలర్ మధుసూదన్ రావు అనవసరంగా దుర్భశలాడినట్టు మున్సిపల్ కమిషన్ జానకిరామ్ కు ఫిర్యాదు చేసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాజీ కౌన్సిలర్ మధుసూదన్ రావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వంటి సంఘటన మళ్లీ జరగకుండా చూడాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-02-2024

విజయవంతంగా టైక్వాండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్

చైర్మన్ బస్వపురం లక్ష్మీనరసయ్య చేతుల మీదుగా బెల్ట్ ల ప్రదానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

టైక్వాండో బెల్ట్ టెస్ట్ లో ఉత్తీర్ణులైన స్టూడెంట్స్ కు బెల్ట్ లు ప్రధానం చేశారు. టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జె సి ఐ ఇందూర్ అధ్యక్షుడు కంచిపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న వీరికి బసవ గార్డెన్ లో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు. జెసిఐ ఇందూర్ నిజామాబాద్, తైక్వాండో అసోసియేషన్ నిజామాబాద్ సంయుక్త ఆధ్వర్యం తైక్వాండో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బెల్ట్ ప్రమోషన్ నిర్వహించారు. విద్యార్థుల నైపుణ్యానికి తగినట్టు సుమారు 50 మంది విద్యార్థులకు వివిధ రకాల బెల్ట్స్, సర్టిఫికేట్ లను ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా తైక్వాండో చైర్మన్ బస్వపురం లక్ష్మి నర్సయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కోచ్, అసోసియేషన్ సెక్రటరీ, జెసిఐ ఇందూర్ అధ్యక్షుడు మనోజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేసే దిశగా రానున్న వేసవిలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించి మరింత ప్రతిభవంతులుగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జె సి ఐ జోన్ అధికారి నయన్, పూర్వ అధ్యక్షుడు బంగారి వీర బ్రహ్మం, వెంకట రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ భక్త మార్కండేయ ప్రాణప్రతిష్ట మహోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో శ్రీ భక్త మార్కండేయ ప్రాణప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శతాధిక ప్రతిష్టాపనాచార్యులు చౌట్ పల్లి గంగాప్రసాద్ దీక్షితులు పౌరోహిత్యంలో చండీ హమము, రుద్రహోమములు, న్యాస హోమము, అధివాస హోమములు, ఫల పుష్పాది వాసము, అవధారములు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. నగర పద్మశాలి సంఘం ఆద్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య , నగర పద్మశాలి సంఘం బాధ్యులు గంట్యాల వెంకట్ నర్సయ్య, దాసరి గుండయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, మందిర కమిటీ చైర్మెన్ లక్కవత్రి దేవదాస్, రాపెల్లి గురుచరణ్, గుడ్ల భూమేశ్వర్, బల్ల లక్ష్మిబాయి, కొండ గంగాచరణ్, చింతల గంగాదాస్, బూస శ్రీనివాస్, జె. సత్యపాల్, తుమ్మ నాగభూషణం, అంకం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని ఎంపీడీవో ఆఫీస్ నందు పల్స్ పోలియో కార్యక్రమం పై మండల టాస్క్ ఫోర్స్ మీటింగు ఏర్పాటు చేయడమైనది.టాస్కోర్స్ మీటింగుకు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 30 బూతులు ఏర్పాటు మరియు మూడు రూట్లుగా విభజించి ఏర్పాటు చేయబడినది అదేవిధంగా ఒకటి మొబైల్ మరియు ట్రాన్సిట్ బూతు ఏర్పాటు చేయడమైనది మండలంలో 30 బూతుల గాను జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లలు 25 69 మంది పిల్లలను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమం మార్చి మూడో తారీకు అనగా పోలియో ఆదివారం రోజున బూతు కార్యక్రమం మరియు మార్చి 4 5 తారీకులలో మొదటి రోజు మిస్సయిన పిల్లలకు ఇంటింటికి తిరిగే కార్యక్రమం ఉంటుందని తెలియజేసినారు. మన మండలంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన గ్రామాలలో మైగ్రేటెడ్ పిల్లలని ప్రదేశాలను గుర్తించి వారందరికి కూడా పోలియో చుక్కలు అందే విధంగా ఏర్పాటు చేయనైనది. అదేవిధంగా ముందస్తుగా అంగన్వాడి కార్యకర్తలకు ఆశలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ ,ఎంపీడీవో రామయ్య, ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ వైద్యాధికారి ఆల్తాఫ్, సూపర్వైజర్లు వీరేందర్, కృష్ణారావు ,ఏ సిడిపిఓ శివమ్మ, మండలంలోని ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు అందరూ పాల్గొన్నారు.

శ్రీ ఆదర్శలో సైన్స్ దినోత్సవ వేడుకలు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువను పెంచుకో వాలని పాఠశాల కర స్పాండెంట్ బోడేపూడి కిరణ్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భం గా విద్యార్థు లు చేపట్టిన పలు సైన్స్ ప్రయోగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రోబో, గ్రాస్ కట్టర్, బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ , పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్ సిగ్నల్స్, ఆటోమేటిక్ వాటర్ సెల్లింగ్ మిషన్ వంటి ప్రయోగాలు చేపట్టారు. సైన్స్ వినియోగం పట్ల విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మానవాళి మనుగడకు సైన్స్ ప్రధాన కారణమన్నారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు సుధీర్, జ్యోతి, రాశి, గోపీచంద్, రేణుక, వినీల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సెపక్ తక్రా ఛాంపియన్షిప్‌కు జిల్లా క్రీడాకారులు

బాలికల విభాగంలో ఐదుగురు, బాలుర విభాగంలో ఒకరు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి సెపక్ తక్ర ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి తెలిపారు. ఇటీవల నల్గొండ జిల్లా లోని ఎన్జీ గ్రౌండ్ లో జరిగిన 9వ సెపక్ తక్రా రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికల టోర్నమెంట్ లో జిల్లా జట్లు అద్భుత ప్రతిభను ప్రదర్శించి మొదటి మూడు స్థానాలను కవాసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులలో రాష్ట్ర జట్టుకు జిల్లాకు చెందిన ఆరుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు సంజీవరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సబ్ జూనియర్ బాలికల విభాగంలో పి. లాస్య ప్రియ, ఎం. మన్విత, బి. లాస్య శ్రీ, రిషిత ఉన్నారు. జూనియర్ బాలికల విభాగంలో పి. శ్రీజ, పి, శ్రీష్ట రాష్ట్ర జట్టులో చోటు సాధించారు. అదేవిధంగా జూనియర్ బాలుర విభాగం లో బి.ఉదయ్ కుమార్ ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎంపికైన ఏఈ క్రీడాకారులు మార్చ్ 26 నుంచి 30 వరకు కర్ణాటక లోని ధవనగిరిలో జరిగే జాతీయస్థాయి సెపక్ తక్రా ఛాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులను జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు కేశ వేణు, ఉపాధ్యక్షులు దీపిక, ల్యాబ్ గంగారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చామ కూర భాగరెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్, గణేష్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవ రెడ్డి, బి. నర్సయ్య, ఒలింపిక్ చైర్మన్ అంద్యాల లింగయ్య, బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, బాజిరెడ్డి జగన్, ప్రవీణ్ రెడ్డి, భక్తవస్థలం, సాయగౌడ్, విజయ్ కాంత్ రావు, ఒమార్, రాజా గౌడ్, గోపిరెడ్డి, రాజగౌడ్, ప్రెసిడెన్సీ పాఠశాల పి ఈ టీ శ్రీనివాస్, క్రీడాసంఘాల బాధ్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

నాలుగు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలని విధులను బహిష్కరించి ధర్నా

లిఖిత పూర్వక హామీ పత్రం సూపరిండెంట్ ఇవ్వడంతో ధర్నాను విరమించిన కార్మికులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఏరియా హాస్పిటల్ , ఎంసిహెచ్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న శాలిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డులకు సంబంధిత కాంట్రాక్టర్ నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని బుధవారం ఉదయం నుండి కార్మికులు తమ యొక్క వీధులను బహిష్కరించి ఏరియా హాస్పిటల్ ముందు ధర్నాకు కూర్చోవడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ నాలుగు నెలల వేతనాల గురించి ఇటీవల ధర్నా చేస్తే సంబంధిత కాంట్రాక్టర్ రెండు నెలల వేతనాలు నిన్న మధ్యాహ్నం వరకు కార్మికుల ఖాతాకు జమ చేస్తానని చెప్పి మాట మార్చినందుకు నిరసనగా ఈరోజు విధులను బహిష్కరించి ధర్నా చేయడం జరిగింది. కార్మికులు నిరసన తెలియజేస్తున్న విషయాన్ని తెలుసుకుని హాస్పటల్ సూపరిండెంట్ శ్రీనివాస్ ప్రసాద్ ధర్నా శిబిరానికి విచ్చేసి సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడారు. అలాగే యూనియన్ నాయకులతో సైతం మాట్లాడడం జరిగింది. రెండు నెలల బకాయి వేతనాలను కార్మికుల ఖాతకు జమ చేస్తానని కాంట్రాక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. అని ఆయన తెలిపారు రేపు సాయంత్రం వరకు కార్మికులందరికీ రెండు నెలల వేతనాలు కార్మికుల ఖాతకు పడేవిధంగా చూస్తానని సంబంధిత సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ కార్మికుల సమక్షంలో లిఖితపూర్వకంగా హామీ పత్రం ఇచ్చారు. మిగతా రెండు నెలల వేతనాలను మార్చి నెలలో కంప్లీట్ చేస్తానని చెప్పడం జరిగింది. కార్మికులు ధర్నాను విరమించి విధుల్లోకి చేరడం జరిగింది. ఈ ధర్నాలో సయ్యద్ కమర్ అలీ, రేణుక, ధనుంజయ్,రాజు,సంగీత,సురేఖ, సరోజ, గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

బండ పోసాని పల్లి పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - వెల్దుర్తి



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండ పోసాని పల్లి నందు సైన్స్ దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగినాయి .జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన ,క్విజ్, బొమ్మలు వేయుట మొదలగు అంశాలలో పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేసినారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఉపాధ్యాయులు సిద్ధరాం గౌడ్, కొండల్ రెడ్డి ,అమీరుద్దీన్ ,స్వప్న, బీరుగొండ ,శ్రీనివాసరావు, కిరణ్ కుమార్ ,ఖదీర్ పాషా, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ మోడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త -సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు చేసిన సైన్సు ప్రయోగాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజేందర్, అరవింద్ ఉపాధ్యాయులు రాజశేఖర్ ,చిత్ర, నీరజ ,దశరథ్ రమేష్ ,విద్యారమణ ,జిజియా, సౌందర్య, వీణ ,నాగలక్ష్మి అనిత ,ప్రవీణులు పాల్గొన్నారు

గుండె పోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లుపేట్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మంచాల రమేష్ గుండె పోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు పలు సినిమాలకు నిర్మాత వహించారు. రమేష్ మరణ వార్త తెలిగానే వారి మేనేత్త ఇంటికి చేరుకొని రోదిస్తుండగా ఆమె హఠాన్మరణం చెందారు. రమేష్ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండేవారని తెలిపారు. ఆ గ్రామంలో ఇద్దరు చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. మరణ వార్త తెలియగానే తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశాకార్యకర్తలు, కార్యదర్శిలు మిత్రులు బారిగా తరలివచ్చారు. మృతికీ సంతాపం తెలిపి అంత్యక్రియలలో పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్) కామారెడ్డి నందు నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, డిబేట్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మరియు గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు బహుమతులు ప్రధానం చేశారు. సైన్స్ యొక్క ప్రాధాన్యత, సైంటిస్ట్ ల యొక్క గొప్పతనం, ముఖ్యంగా సి. వి. రామన్ రామన్ ఎఫెక్ట్ గురించి, సైన్స్ లో జరుగుతున్న ఆవిష్కరణ ల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ వి. రాధిక, వైస్ ప్రిన్సిపల్ వి. రేణుక, అకాడమిక్ కో ఆర్డినేటర్ కే. వనజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 280 మంది విద్యార్థులకు గాను, 274 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆరుగురు విద్యార్థులు గైరాజరయ్యారు. ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం, డెక్ మెంబర్స్ శ్రీనాథ్, నాగేశ్వరయ్య లు ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారని కళాశాల చీఫ్ సూపరిండెంట్ ఎల్. ప్రతాప్ కిరణ్, డిపార్ట్మెంటల్ అధికారి బి. రాజా గౌడ్ తెలిపారు.

శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - మాసాయిపేట మెదక్

మెదక్ జిల్లా మాసాయిపేటలోని శ్రీ రేణుక మాత దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దేవాలయం యొక్క తాళాలు ధ్వంసం చేసి దేవలయంలోనికి ప్రవేశించి అమ్మవారి వెండి వస్తువులు, బంగారు ముక్కుపుడక, అక్కడ ఉన్న ఆలయ నిర్వాహకులు తెలి పారు.

ఆలయ ప్రాంగణం లో గల సీసీ కెమెరాలు వైర్లు తొలగించి దొంగతనం చేశా రని బుధవారం ప్రొద్దున పూజా కార్యక్రమం నిర్వహించేందుకు వచ్చే సమయం లో ఆల యం తాళాలు పగలగొట్టి ఉన్నాయని ఆలయ నిర్వాహకులకు పోలీసులకు తెలుపగా సంఘటన స్థలానికి చేరుకున్న డి.ఎస్.పి వెంకటరెడ్డి విచారణ చేపట్టారు. డిఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దొంగలను ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టేది లేదని వారిని తొందర్లోనే పట్టుకుంటా మని తెలిపారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-02-2024

మహిళలను కించపరిచేలా రేవంత్ వ్యాఖ్యలు

- ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలను అగౌరవపర్చడమేనా
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి28 : మహిళలను కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగానే రేవంత్ రెడ్డి భాష ఉందని.. ముఖ్యమంత్రి అనే సోయి ఆయనకు లేదని మండిపడ్డారు.ఇందిరమ్మ రాజ్యం అంటూ మహిళలను అగౌరవపర్చే విధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడిన సత్యవతి రాథోడ్.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఎన్ని హామీలు ఉన్నాయో రేవంత్ రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల్లో మొత్తం 13 హామీలు ఉన్నాయన వివరించారు. మహాలక్ష్మి పథకం కిందనే మూడు హామీలు ఉన్నాయని సత్యవతి రాథోడ్ అన్నారు. మహిళలకు ఇస్తామన్న 2,500 రూపాయల హామీ ఏమైందని ప్రశ్నించారు. 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ 40 లక్షల మందికి మాత్రమే వర్తిస్తుందని.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులకు ఈ స్కీం వర్తింపజేయాలని అన్నారు. గ్యాస్ కనెక్షన్లు కేవలం మహిళల పేరు మీద ఉంటేనే సబ్సిడీ వస్తుందని ప్రభుత్వం చెప్తోందని.. గ్యాస్ కనెక్షన్లు పురుషుల పేరు మీద ఉన్నా సబ్సిడీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం బోగస్ పథకంగా మారిందని ఆమె ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులను నడపాలని సత్యవతి రాథోడ్ కోరారు. మహిళలకు సరిపడా బస్సులను ప్రభుత్వం నడపాలని డిమాండ్ చేశారు.

ఆరు గ్యారెంటీల చట్టబద్ధత ఏమైందని నిలదీశారు. పింఛన్లు 4,000 ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని ఆరోపించారు. గుడ్డిగా హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఆరు వందల కొర్రీలు పెడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పరుష పదజాలం మానుకోవాలని సత్యవతి రాథోడ్ హితవు పలికారు. కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడమే రేవంత్ రెడ్డి ఎజెండాగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీటును టచ్ చేసే వాళ్లు పక్కనే ఉన్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నారని అన్నారు. తాను జైలుకు వెళ్లానని అందరిని జైలుకు పంపాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు. దళితులు, గిరిజనులకు బీఆర్ఎస్ ప్రభుత్వం 100 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చిందని సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేది 100 యూనిట్లేనా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన ఉద్యోగ నియామక పత్రాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించినవే అని గుర్తుచేశారు. రైతులకు ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో కౌలు రైతులను ఏ విధంగా గుర్తిస్తారని ప్రశ్నించారు. రైతులకు ఇస్తామన్న బోనస్ ఏమైందని నిలదీశారు. మేడిగడ్డను రిపేర్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.

పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదు

యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

విద్యార్థులు పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా చదువు పై దృష్టి సారించి, మంచి ఉత్తీర్ణత సాధించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ లకు ఆయన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జమెంట్రీ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశ పెట్టె సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థికి అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎల్పుల కిరణ్ కుమార్, ఒరుగంటి సురేందర్, సాయి, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్, అష్రాఫ్, నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకుని విద్యార్థిని..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభం కావడంతో బాన్సువాడ పట్టణంలోని జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రానికి పిట్లం మండలం బండపల్లి గ్రామానికి చెందిన భాగ్య అనే విద్యార్థి పరీక్ష సమయానికి చేరుకుక పోవడంతో అధికారులు పరీక్షకు అనుమతించలేదు. విద్యార్థిని నిరాశతో వెనుతిరిగారు. ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు, వారి కుటుంబ సభ్యులు, అర్థం చేసుకొని విద్యార్థులకు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేర్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, వారి బంగారు భవిష్యత్తు నాశనం కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని పలువురు పేర్కొన్నారు

బాన్సువాడలో కౌన్సిలర్ ఇంటి వద్ద హైడ్రామా....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పదవ వార్డ్ కౌన్సిలర్ రమాదేవి రాజా గౌడ్ ఇంటి వద్ద బుధవారం హైడ్రామా నెలకొంది. కౌన్సిలర్ ను బుజ్జగించేందుకు టిఆర్ఎస్ పార్టీ ప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కౌన్సిలర్ ఇంటికి చేరుకోవడంతో ఒక్కసారిగా కాలనీలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను సముదాయించి అక్కడ నుంచి పంపించేశారు. పోలీసుల జోక్యంతో కథ సుఖాంతంగా ముగిసింది.

ప్రశాంతంగా సర్వ సభ్యవేశం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలో బుధవారం రైతు వేదిక భవనంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి లింగాల స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని సమావేశం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసీ హన్మాండ్లు, ఎంఆర్ఓ అనిల్, ఎంపిడిఓ, వైస్ ఎంపిపి, డిప్యూటీ తహసిల్దార్, వివిధ గ్రామాల ఎంపిటిసి లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 75 రోజుల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు అభయస గ్యారెంటీల లో ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కృషిని శ్రమను గుర్తించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టాలని టిపిసిసి ఆదేశించింది. అందులో భాగంగా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబిలి బసవరాజ్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీ లను అమలు పరిచే దిశగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని ఆయన వెల్లడించారు. అధికారం వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేదలకు ఆసుపత్రిలో చికిత్సలు పొందడానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన గుర్తు చేశారు. సోనియా గాంధీ మాట శిలా శాసనంగా భావించి ఆమె ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కగా సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తారని తమకు ధీమా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ప్రజల్ని తప్పుదోవ పట్టించడానికి రేవంత్ రెడ్డి సర్కార్ పై దుమ్మెత్తి పోస్తున్నారని ఆరోపించారు. అభయాస్తనిచ్చిన 6 గ్యారంటీలో నాలుగో గ్యారంటీలు 75 రోజుల పూర్తి చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీర్కూర్ అధ్యక్షుడు యామ రాములు, మాజీ సర్పంచ్ సానిపు గంగారాం, నాయకులు కిరణ్ కుమార్, ఇక్బాల్ పటేల్, తదితరులు, పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాల సిబ్బందికి వినతి పత్రం అందజేసిన మేరు సంఘం సభ్యులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో బుధవారం టైలర్స్ డే సందర్భంగా మేరు సంఘం సభ్యులు సమావేశమై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వేటూరి హనుమాన్లు మాట్లాడుతూ. మేరు. కులస్తులను. బీసీడీ నుండి బీసీ ఏలోకి మార్చాలని. మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేసి. జూకి మిషన్లు ఉచితంగా అందజేయాలని. మేరు కులవృత్తి పై ఆధారపడి జీవిస్తున్న. మేరు. కులానికి చెందిన వారికి మాత్రమే ఉచిత విద్యుత్ ఇవ్వాలని. ఇల్లు లేని నిరుపేద మేరు. కులస్తులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని. మేరు కులస్తులకు. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోను ఇప్పించాలని. ఆర్డిఓ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యక్షులు పెండ్యాల భాస్కర్. రేపర్తి వారు యాదవ్. ప్రధాన కార్యదర్శి. రాచర్ల వారు వెంకటి. శీలం కోటి మహేష్. ఎన్నవార్ జీవన్. కండక్టర్ హనుమాన్లు. పెండ్యాల సురేష్ పెండ్యాల సాయి. తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల మోజులో నడిరోడ్డుపై నరమేధం...

సకాలంలో బాధ్యతగా స్పందించ నీ సంబంధిత అధికారులు...

గాలిలో కలిసిపోతున్న యువకుల ప్రాణాలు.....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మత్తు పదార్థాలో మాదక ద్రవ్యాలో ఏదో ఒకటి సేవించడం, ఆ కైపులో కారో బైకో ఎక్కి అతివేగంతో బండి తోలుతూ ప్రాణాంతక ప్రమాదాలకు తెగించడం– అదే రహదారి ఉగ్రవాదం! మొన్నీమధ్యనే ఏపీలోని అన్నమయ్య జిల్లా మదనపల్లె దగ్గర మద్యం మత్తులో కారు నడిపి క్షణాల వ్యవధిలో రెండు ప్రమాదాలు చేసిన వ్యక్తితో పాటు మరో నలుగురు మృత్యువాత పడిన వైనం భయానకంగా ఉంది. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డుపక్కగా నడిచి వెళుతున్న ఇద్దరు రైతుల్ని బలిగొన్న కారు, అదే వేగంతో బోర్‌వెల్ లారీని ఢీ కొట్టడంతో కారు టాప్‌తోపాటు డ్రైవర్ తలా ఎగిరిపోయింది! శకటాసురులఅభయారణ్యాలుగా పరువు మాసిన నగరాల జాబితాలో చెన్నై తరవాతి స్థానం విజయవాడదేనని లోగడే గణాంకాలు ఎలుగెత్తాయి. అందుబాటులో ఉన్న తాజా వివరాల మేరకు– 2022లో ఏపీ వ్యాప్తంగా 21,249 రహదారి ప్రమాదాల్లో 8,293 మంది మృత్యువాత పడగా, అందులో 81 శాతం మరణాలకు అతివేగమే కారణమైంది. రోడ్డు ప్రమాద మృతుల సంఖ్యాపరంగా ఏపీ ఎనిమిదో స్థానంలో ఉంటే, తెలంగాణ పదోస్థానంలో వెన్నంటి నిలిచింది. దేశవ్యాప్తంగా లిక్కర్ విక్రయాల్లో 45 శాతం వాటా అయిదు దక్షిణాది రాష్ట్రాలదే కాగా, ఆ మందూ మార్బలమూ రహదార్ల మృత్యుఘోషకు తన వంతు పుణ్యం కట్టుకొంటోంది. ఇండియాలో సగటున ప్రతిరోజూ 1264 రోడ్డు ప్రమాదాలు 462 మంది అభాగ్యుల్ని కబళిస్తుండగా– 72.4 శాతం ప్రమాదాలకు, 75.2 శాతం మరణాలకు అతివేగమే ప్రధాన కారణమవుతోంది. చట్టం అంటే భయం లేకపోవడమే ఇంతటి అనర్థానికీ కారణమన్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ 2030 నాటికి రహదార్ల నెత్తుటి దాహాన్ని సగానికి తగ్గిస్తామంటున్నారు. తాగి మృత్యుశకటాలు తోలే వాళ్ల తాటతీసేలా కఠిన శిక్షల కొరడా ఝుళిపించనంతకాలం, పరిస్థితి మెరుగు పడే అవకాశమే లేదు. ప్రపంచవ్యాప్త వాహన శ్రేణిలో పట్టుమని ఒక్కశాతం ఉన్న ఇండియాలో రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య పదిశాతానికి పైబడటమే నగుబాటు. రష్యా జపాన్ నార్వే డెన్మార్క్ వంటి పది దేశాలు ఇప్పటికే రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్యను సగానికిపైగా తగ్గించాయని, మరో 35 దేశాలు ఆ లక్ష్యానికి చేరువలో ఉన్నాయని ప్రపంచ స్థాయీ నివేదిక వెల్లడిస్తోంది. ఆయా దేశాల చొరవ పట్టుదల కారణంగా రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్యలో అయిదు శాతం తగ్గుదల నమోదు కాగా, ఇండియాలో మాత్రం గణనీయంగా పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. లోగడ ఇండియాలో 4,80,652 రోడ్డు ప్రమాదాల్లో దాదాపు లక్షా యాభైవేలమంది (31 శాతానికిపైగా) మృత్యువాత పడగా, అంతకంటే ఎక్కువగా సుమారు అయిదు లక్షల యాక్సిడెంట్లు నమోదైన జపాన్‌లో మృతుల సంఖ్య 4,698 అంటే, 0.94శాతం! 3.08 లక్షల ప్రమాదాలు జరిగిన జర్మనీలో మృతుల సంఖ్య 3206 (1.04 శాతం). యాక్సిడెంట్ అంటే ఊహాతీతంగా జరిగేది. అలాంటి సందర్భాల్లోనూ ప్రాణనష్టం కనిష్ఠ స్థాయిలో ఉండేలా ఆయా ప్రభుత్వాలు తీసుకుంటున్న సకల విధ భద్రతా చర్యలూ ఎంతగానో అక్కరకొస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల కారణంగానే ఇండియా జీడీపీలో ఏటా 3.14శాతం నష్టపోతోందని తెలిసినా తీరైన దిద్దుబాటు చర్యలు కొరవడ్డ ఫలితంగానే– సంపాదించే పెద్ద దిక్కును కోల్పోయి లక్షలాది కుటుంబాలు నిస్సహాయంగా వీధిన పడుతున్నాయి. రహదారి నిర్మాణంలో డిజైన్ల లోపాలు, కాంట్రాక్టర్ల చేతివాటానికి రుజువులుగా బయటపడే గుంతలు, భద్రతా ప్రమాణాలు కొరవడిన వాహనాలు– వీటిని సరిచేయడం ప్రభుత్వాల వల్ల కాదా? మందుకొట్టి వాహనం నడిపితే, అతివేగంతో దూసుకుపోతే– వెయ్యో రెండువేలో చలానా రాయడం కాదు3 బుల్ స్టాప్ బండిని జప్తు చేసి కఠిన కారాగార శిక్ష విధిస్తే శకటాసురుల కూసాలు కదలవా? ప్రతి రోజూ ఒక పెద్ద బోయింగ్ విమానం కుప్పకూలిన స్థాయిలో సంభవిస్తున్న మరణాలు ఈ దేశం ఎదుర్కొంటున్న మహోపద్రవం. దాన్ని ఎదుర్కొనే సమగ్ర కార్యాచరణ తక్షణం పట్టాలకెక్కకుంటే, రోడ్డు ప్రమాద మృతులు, జీవన్మృతుల కుటుంబాల కన్నీటి సంద్ర ఘోషను ఆపడం ఎవరితరం? ఇప్పటికైనా సంబంధిత అధికారులు సకాలంలో స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకొని, రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొని, యువకుల ప్రాణాలు కాపాడాలని వారి తల్లిదండ్రులు, ప్రజలు, కోరుతున్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు మాసాని శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ హామీలలో భాగంగా సిలిండర్ 500 రూపాయలు 200 యూనిట్లు గృహలక్ష్మి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-02-2024

తాడుకోలులో పలువురు కాంగ్రెస్‌లో చేరిక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోలు గ్రామంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భర్త విద్యా కమిటీ చైర్మన్ రాజు, మాజీ వార్డ్ సభ్యులు రాజు, బారాస నాయకులు డాక్టర్ హాజీ లు బుధవారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాగప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత బాలక్రిష్ణ గుప్త, మధుసూదన్ రెడ్డి, తదితరులు ,పాల్గొన్నారు.

దారులకు అడ్డంగా ఉన్న ఇనుప కంచెలు తొలగించాలని తహశీల్దార్‌కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె బుధ వారం మండల కేంద్రం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు దారిలో అడ్డుగా ఇనుప కంచెలు తొలగించాలని గ్రామస్థులు తహశీల్దార్ కు పిర్యాదు చేశారు. సుమారు ముప్పై సంత్సరాలుగా ఇండ్లు నిర్మాణం చేయకుండా ఖాళీగా ఉన్న స్థలాలు ఏ ఒక్కరు ఇంటి నిర్మాణం చేయక పొవడం తో రెవిన్యూ అధికారులు ప్రభుత్వానికి అప్పగించడం తో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు దారులకు వదిలేసినరని అట్టి భూములు అక్రమిస్తున్నరని తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు పట్టణంలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ద్వితీయ భాష పరీక్షకు మోడల్ స్కూల్లో 289 విద్యార్థులకు గాను 254 మంది విద్యార్థులు, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 322 మంది విద్యార్థులకు గాను 311మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు యంత్రాంగం 144 సెక్షన్ ను విధించింది. కాగా నేటి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ద్వితీయ సంవత్సరం ద్వితీయ భాష పరీక్షకు మోడల్ పాఠశాలలో 266 మంది విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 278 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షకు హాజరైయ్యే విద్యార్థులకు మొబైల్ ఫోన్స్, తదితర ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకు రాకూడదని సూచించారు. నిబంధన అమలులో ఉన్న నేపథ్యంలో విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెంపు

టైమ్స్ అఫ్ వార్త మందమర్రి:

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్, పట్టణ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్ లు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఏడాదికి ఒకసారి కాకుండా ప్రతి మూడు నెలలకు ఒక్కసారైనా పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 60మంది విద్యార్థులు తమ ఆవిష్కరణలు ప్రదర్శించగా, పలు ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం ఎం రాజు, ఏజెడ్ఏసి శివ కోటేశ్వరరావు లు పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎర్ర సంపత్, సి బ్యాచ్ రవి, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు సకాలంలో హాజరవ్వాలి

వర్ధన్నపేట సీఐ సూర్యప్రకాష్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల(పాఠశాల) కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సిఐ జి.సూర్య ప్రకాష్, ఎస్సై వడ్డే సందీప్ కుమార్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. సెంటర్ నిర్వాహకులకు, విద్యార్థులకు పలు సూచనలను, పాటించవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరీక్షలకు హాజరయ్యే ప్రతీ విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా, పరీక్షా సమయానికి సకాలంలో హాజరై, పరీక్షలను సజావుగా రాయాలని, ఎలాంటి మానసిక ఆందోళనకు గురి కావద్దని సూచించారు. ఆలస్యంగా వచ్చి సంవత్సరం పాటు కష్టపడి చదివి పరీక్షలకు హాజరు కాకుండా ఉండి, మీ భవిష్యత్తుకు ఆటంకం కలుగకుండా మీ తల్లిదండ్రులను బాధకు గురి చేయొద్దని విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎస్సై పి.సదానందం, రాయపర్తి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పంటలను పరిశీలించిన అధికారి

టైమ్స్ ఆప్స్ వార్త - రాజంపేట

రాజంపేట మండలంలోని అర్గొండ, కొండాపూర్, సిద్దాపూర్ గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి సుప్రజ జ్యోతి మాట్లాడుతూ ప్రధానంగా యాసంగి సీజన్లో వరి, మొక్కజొన్న, శనగ, కూరగాయ పంటలను ప్రధానంగా సాగు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా వరి పంటలో అక్కడక్కడ మోగి పురుగు (కాండం తోల్చు పురుగు) గమనించారు. మోగి పురుగు గమనించిన వెంటనే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఒక ఎకరానికి 8-10 కిలోలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 7-8 కిలోలు ఇసుకలో సమనంగా కలిపి సాయంత్రం వేళల్లో చల్లుకోవాలి, పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే కార్టప్ హైడ్రోక్లోరైడ్ (50% ఎస్ పి) అనే మందును 2 గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పొలం అంతా సమానంగా పిచికారి చేయాలి అని అన్నారు. అక్కడక్కడ ప్రధాన పొలంలో సల్ఫైడ్ దుష్ప్రభావ లక్షణాలు గమనించడం జరిగింది. నివారణకు నాటు వేసిన పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెడుతు ఉండాలని, నాటు వేసే 15 రోజుల ముందు రైతులు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ అనే ఎరువు మందును పొలమంతా చల్లి కలియదున్నుకోవడం వల్ల లోప లక్షణాలు రాకుండా ఉండటానికి ఆస్కారం వుంటుందని తెలిపారు.

దేశం సుభిక్షంగా ఉండాలంటే మోదీని గెలిపించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

ఎంపీ అరవింద్ మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న అగయిత్యాలను వ్యతిరేకించాలంటే బిజెపి గెలవాలని అన్నారు. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అందరికీ నరేంద్ర మోడీ ఆరోగ్య భీమా అందిస్తున్నాడని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ ఎంపీగా నేను ఉన్నప్పుడు మన ప్రాంతాల్లోకి వచ్చిన మన పార్లమెంట్ సెగ్మెంట్ లో పార్లమెంట్ నియోజకవర్గంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం జీవన్ జ్యోతి, ఉజ్వల యోజన, సురక్ష బీమా అందిస్తుందన్నారు. ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతున్న కార్యకలాపాలు ఆపాలంటే మరొకసారి నరేంద్ర మోడీ 400 పై చిలుకు సీట్ల తోటి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు స్వర్గం, నరకం మధ్యలో ఉంటాయని ఏది కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... దేశద్రోహులు ఒకవైపు రాహుల్ కాన్ రేవంత్ కాన్ వైపు ఉంటారా కాషాయ జెండాల వైపు ఉంటారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ 1947లో మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వాళ్ళ రాజకీయ స్వార్థం గురించి హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించారని ఆరోపించారు. ఉద్యమాలు అనుకుంటా వేలాది తెలంగాణ యువకులను చంపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఈరోజు దేశంలో సుభిక్షంగా అన్ని మతస్తుల ప్రజలు ఉంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. బలవంతంగా హిందువులందరికీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చెప్పిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు నర్సింహా రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, ఉపాధ్యక్షుడు సంతోష్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలా సంఖ్య పెంచాలి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:

ఉపాధి హామీ పనులలో కూలీలా సంఖ్య పెంచాలని అడిషనల్ డిఆర్డిఓ దత్తా రావు, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాల యంలో ఉపాధి హామీ పథకం వారంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులలో ఆలసత్వం వహించవద్దన్నారు. అదేవిధంగా నర్సరీల పర్యవేక్షణకు సంబంధించి సిబ్బందికి తగు సలహాలు సూచనలు జారీ చేశారు. ఈకార్య క్రమంలో మండల పంచాయతీ అధికారి బి బీరయ్య, సిబ్బంది రజియా,మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూదరి హరీష్‌కు జర్నలిజం ఎంఫిల్ లో గోల్డ్ మెడల్

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

మండలానికి చెందిన పరిశోధక విద్యార్థి పూదరి హరీష్ కుమార్ జర్నలిజం శాఖలో ఎంఫిల్ పరిశోధనకు గాను గోల్డ్ మెడల్ అందుకున్నారు. రవీంద్ర భారతి వేదికగా తెలుగు యూనివర్సిటీ నిర్వహించిన 16వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరాజన్, తెలుగు యూనివర్సిటీ విసి ఆచార్య తంగెడ కిషన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ గారి చేతుల మీదుగా హరీష్ స్వర్ణ పథకం అందుకున్నాడు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా సంబంధ ప్రచార ప్రభావం,తెలంగాణ రాష్ట్ర అధ్యయనం అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను 2016-17 బ్యాచ్ ఎంఫిల్ పట్టా, గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ విజేత, పరిశోధక విద్యార్థి హరీష్ మాట్లాడుతూ, పరిశోధనకు ప్రోత్సహించిన జర్నలిజం శాఖ ప్రొఫెసర్లకు, అలాగే వీసీ, రిజిస్ట్రార్, ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:

పట్టణ మేరు కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మార్కెట్ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు గంప ఆంజనేయులు, గుడ్ల శ్రీనివాస్ లు హాజరై, ముందుగా కుల దైవం జతగిరి శంకర దాసమయ్య చిత్రపటానికి కుల సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. మేరు కుల సంఘం పెద్దలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు రాయబారపు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు రాయబారపు జనార్దన్, ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ లు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం టైలర్స్ డే వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఈ సంవత్సరం సైతం పెద్ద సంఖ్యలో టైలర్లు కార్యక్రమానికి హాజరుకావడం సంతోషకరమైని ఆనందం వ్యక్తం చేశారు. దర్జా లేని దర్జీ బతుకులు తమవని, అటువంటి ధీనమైన పరిస్థితిలో ఉన్న టైలర్ లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రవీందర్, కోశాధికారి మామిడిశెట్టి సూర్యనారాయణ, ఉ పాధ్యక్షుడు గట్ల సారంగపాణి, సభ్యులు గంగన్న, కర్నె వెంకన్న, గజనాల రాజన్రు, మామిడి శెట్టి శ్రీనివాస్ టైలర్ దుకాణాల యజమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కవిత కేసు విచారణ 13కు వాయిదా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28 : మహిళలను దర్యాప్తు సంస్థలు ఇంట్లోనే విచారించాలనే అంశంపై భారాస ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరగాల్సి ఉంది. అయితే, కోర్టు సమయం ముగియడంతో తదుపరి విచారణను త్వరగా జరపాలని కవిత తరఫు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మార్చి 13న చూస్తామని ధర్మాసనం తెలిపింది. కాగా, మద్యం కేసులో విచారణకు రావాలని ఈడీ జారీ చేసిన నోటీసులను గతేడాది కవిత సవాలు చేశారు. గతంలో ఆమె పిటిషన్‌ను నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో జత చేసిన విషయం తెలిసిందే. పిటిషన్లపై విడివిడిగానే విచారణ చేపట్టనున్నట్లు గత విచారణలో జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం స్పష్టం చేసింది. 3 కేసులు వేర్వేరు అని, కలిపి విచారణ చేయడం సబబు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-02-2024

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో సిసి రోడ్ల నిర్మాణం

శంకుస్థాపన చేసిన చేబ్రోలు

చిన్న బీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ తో గ్రామంలో సుమారుగా 30 లక్షల రూపాయలు మంజూరైనాయి అట్టి రోడ్లను గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని రాబోయే రోజుల్లో మధిర నియోజకవర్గానికి స్వర్ణయగమని పేర్కొన్నారు . ఈ గ్రామానికి ఇంకా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ప్రగతి భవన్ వెళ్లి మంజూరు కోసం దరఖాస్తు చేయనున్నట్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గతం బాలరాజు, కార్యదర్శి భూశి రాజు సహాయ కార్యదర్శి ఖమ్మంపాటీ యోహాన్ కోశాధికారి మర్సకట్ల సంజీవరావు సభ్యులు బుద్ధ భూపాల్ సోమ శాంతయ్య తోటమాల రవి గుజ్జు ఆనందరావు తెలగపల్లి వీరయ్య కోటపర్తి సతీష్ దీరిపురపు సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నాయకులు పిల్లి రాహుల్ మాజీ సర్పంచ్ కొప్పుల పెద్దకాంతయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

పుష్కర మహోత్సవాల సందర్భంగా సుదర్శననరసింహ ఇష్టి, గజవాహనము

టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్

మాక్లూర్ మండల పరిధిలోని మామిడిపల్లి శివారులోగల శ్రీ అపురూప వెంకటేశ్వర ఆలయములో,పుష్కర బ్రహ్మోత్సవాల సందర్భముగా సుదర్శననరసింహ ఇష్టి, గజవాహన కార్యక్రమం బుధవారం ఘనంగాకొనసాగాయి. ఉదయం 8-00 శాంతిపాఠము, వేదాది విన్నపములు ద్వారతోరణ ద్వాజకుంభ ఆరాధన, మూర్తి కుంభఆరాధన, సర్వ విధ శాంతికి దుష్ట ప్రయోగనివారణకై, శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి, సూక్త హోమం, పూర్ణహుతి, నివేదనశాసనం, సాయంకాల సమయంలో శ్రీ విష్ణు సహస్ర నామా స్తోత్రపారాయణం, గజవాహనము, ప్రణయకలహోత్సవం, బలిహారణ, నీరజనం, వంటికార్యక్రమాలు కొనసాగాయి. మధ్యాహ్నం సమయంలో అన్నదాన కార్యక్రమంకొనసాగింది. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని స్వామివారిని దర్శించుకొన్నారు.మధ్యాహ్నం 2 గంటల నుండి పౌరాణిక నృత్యప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటిచైర్మన్ అమృతలత రెడ్డి, ప్రభ దేవి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి,రమణ రెడ్డి, ఆలయకమిటి సభ్యులు,చుట్టుప్రక్కలగల గ్రామాలప్రజలు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్ట వేసిన పెద్ది కృష్ణమూర్తిపై దుష్ప్రచారం చేయడం సరికాదు

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల

దేవరుప్పుల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మండల యువజన నాయకులు ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ ఉపా అధ్యక్షుడు దావేర అనిల్ మీడియాతో మాట్లడుతూ గత పది సంవత్సరాలుగా అక్రమ ఇసుక రవాణాకు తెరలేపిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు అక్రమ ఇసుక రవాణను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటే వారికి మింగుడు పడడం లేదు అన్నారు దేవరుప్పుల మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ మూర్తి పై దుష ప్రచారం చేయడం సరికాదన్నారు. బిఆర్ఎస్ నాయకులకు అక్రమ ఇసుక రవాణా పై చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు.ఉప్పుల అనిల్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్ ,మాసంపల్లి మహేందర్, రెడ్డి రాజుల రమేష్, కామరెడ్డి గూడెం గ్రామపార్టీ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య,పొట్టిగుట్ట తండా. గ్రామపార్టీఅధ్యక్షుడు,నునావత్ నర్సింహ.ధర్మపురం గ్రామపార్టీ అధ్యక్షుడు,సంగి రవికుమార్,పులి పంపుల భాస్కర్ ,తోటకురి రమేష్, కారు పోతుల యాకన్న,ఉప్పుల ప్రకాష్, రుద్రోజ్ చారి, కొంగరి ఉమేష్, చింత శ్రీకాంత్, చింత నిఖిల్, కారు పోతుల సురేష్, లొడంగి అశోక్, తోటకూరి మహేష్,బీసు ఉదయ్,చిత్తలూరి మధు, దౌపాటి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

వీడిన ఉత్కంఠ...!!!

- భువనగిరి మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి పోతంశెట్టి వెంకటేశ్వర్లు
- వైస్ చైర్మన్‌గా బిజెపి కౌన్సిలర్ మాయ దశరథ
- కాంగ్రెస్‌కు మెజార్టీ ఉన్న వైస్ చైర్మన్ పదవి బిజెపికి కట్టబెట్టిన కాంగ్రెస్
- వ్యూహం లేక సమావేశం నుండి వాకౌట్ చేసిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు
- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పచ్చల హేమలత రాజీనామా
- ఆమె బాటలో మరెందరో ?



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

హైదరాబాద్‌కు కూతపెట్టు దూరంలో ఉన్న భువనగిరి పుర పాలక సంఘంలో చైర్మన్, మున్సిపల్ చైర్మన్ పదవులకు జరగాల్సిన ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు తెరదింపింది. బుధవారం బోనగిరి పురపాలక సంఘం సమావేశ మందిరం లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల ప్రత్యేక అధికారి, భువనగిరి డిప్యూటీ కలెక్టర్ బి. జయశ్రీ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ స్వతంత్ర కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫిషియో సభ్యుడితో కలుపుకొని 36 మంది సభ్యులు హాజరు కావాల్సి ఉండగా ఈ ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ బిజెపి, రాజకీయ పార్టీలకు చెందిన కౌన్సిలర్లతో పాటు 30 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. మున్సిపల్ చట్టం ప్రకారము మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక చేతులు ఎత్తి ఎన్నుకునే ప్రక్రియ కొనసాగుతుంది. ఈ ప్రత్యేక సమావేశానికి కోరం ఏర్పడాలంటే 19 మంది కౌన్సిలర్ లు ఉ పస్థితి కావాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేక సమావేశానికి కోరం కు మించి కౌన్సిలర్లు హాజరు కావడంతో ఎన్నికల సాఫీగా కొనసాగాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతంశెట్టి వెంకటేశ్వర్లు కు 18 కౌన్సిలర్లు చేతులెత్తి ఓట్లు వేయడంతో ఆయన మున్సి పల్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు వాకౌట్ చేయడంతో బిజెపి కౌన్సిలర్ మాయ దశరథ వైస్ చైర్మన్గా ఏకగ్రీవ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి ప్రమాణ పత్రాన్ని అందజేశారు. కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ కౌన్సిలర్ల మదుతున్నప్పటికీ కేవలం ఆరు కౌన్సిలర్ కలిగిన బిజెపికి వైస్ చైర్మన్ పదవి కట్టబెట్టడంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే విహాత్మకంగా వ్యవహరించలేదని ఆరోపణలు వెలుగు చూస్తున్నాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక పార్టీ అయినా బిజెపి పార్టీకి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎలా అని వారి పరిస్థితులలో వైస్ చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందని ఎలా సమ్మర్దించుకుంటుంటారని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తు న్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, పొరపాక పురపాలక సంఘం అయినప్పటికీ వైస్ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీకి పొందాల్సినప్పటికీ బీజేపీ అభ్యర్థికి ఎలా మద్దతిస్తారని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పచ్చల హేమలత తన కౌన్సిల్ పదవికి రాజీనామా చేశారు. ఆమె బాటలో చాలామంది కౌన్సిలర్లు భవిష్యత్తులో రాజీనామా చేయ నున్నారని సమాచారం. గతంలో టిఆర్ఎస్ బిజెపి మధ్య జరిగిన అలయన్స్ లో భాగంగా గతంలో చైర్మన్ పదవి శ్రీ లావణ్య రెండు నెలల సంవత్సరాలు, మరో రెండు రోజుల సంవత్సరాలు టిఆర్ఎస్ అభ్యర్థి చైర్మన్ పదవులను షేర్ చేసుకున్న సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఎంతో ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మెజార్టీ కౌన్సిలర్ ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, బిజెపి నాయకత్వం మధ్య జరిగిన రహస్య సమావేశం ఫలితంగా అందరి కౌన్సిలర్లను ఆశచశ్చర్యపరిచే విధంగా రహస్య ఒప్పందం మేరకే ఎమ్మెల్యే అనువాద పరిస్థితిలో వైస్ చైర్మన్ పదవి వారికి ఇవ్వడం జరిగిందని ప్రకటించడం సహేతుకమైన ప్రకటన కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామం భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు గుదిబండగా కానున్నదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన అనంతరం భువనగిరి మున్సిపాలిటీ చెందిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్లు ఎన్నిక కావడం పట్ల పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. పట్టణ నడిబొడ్డులో కలిగి ఉన్న బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాపు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పరుస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి కౌన్సిల్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మార్నింగ్ ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి కి అతను తన ఎంపికకు సహకరించిన ందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పూలమాలలో శాలువలతో ఎమ్మెల్యేకు సత్కరించారు.

శంకర్‌పల్లి వైస్ ఎంపీపీగా బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల నూతన వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో మొత్తం 13 మంది ఎంపీటీసీ సభ్యులు ఉ ండగా.. వైస్ ఎంపీపీ, టంగుటూరి ఎంపిటిసి ఇద్దరు మరణించగా, 11మంది ఎంపిటిసి లు ప్రస్తుతం ఉన్నారు. ఎన్నికకు తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. కొత్తపల్లి, కొండకల్ ఎంపిటిసి సభ్యులు ఇద్దరు హాజరు కాలేదు. మహాలింగాపురం ఎంపీటీసీ యాదగిరి వైస్ ఎంపీపీగా ప్రొద్దుటూరు గ్రామ ఎంపీటీసీ ప్రవళిక వెంకట్ రెడ్డిని ప్రతిపాదించారు. పర్వేద ఎంపీటీసీ వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ గా ప్రవళికను బలపరిచారు. చేవెళ్ల డిఎల్ పిఓ సతీష్ చేతుల మీదుగా వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ ప్రవళికను జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డికి మండల, మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎండిఓ వెంకయ్య గౌడ్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

గొర్ల మందపై కుక్కలు, తోడేళ్లు దాడి సుమారు 120 గొర్రెలు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో కుక్కల దాడిలో దాదాపు 120 గోర్లు చనిపోయిన ఘటన విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దాయం రవీందర్ రెడ్డి వ్యవసాయ తోటలో మంగళవారం అర్ధరాత్రి గొర్రెల మందపై కుక్కలు,తోడేళ్లు దాడి చేశాయి. సుమారు 120కు పైగా గోర్లు మృతి చెందడంతో అందాద 15 లక్షల రూపాయలు నష్ట పోయానని తెలిపారు లక్షలరవీందర్ రెడ్డి తీవ్ర విషాదంలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక రాబడి

ప్రాంతీయ ఉద్యాన శాఖ అధికారి స్రవంతి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అధిక రాబడి పొందవచ్చని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉ ద్యాన శాఖ అధికారి వి స్రవంతి అన్నారు. మండలంలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను బుధవారం పరిశీలించారు. రైతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగపరచుకొని ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఆయిల్ ఫామ్ తోటలను రైతులు మూడు సంవత్సరాలు పోషించినట్లు అయితే 30 సంవత్సరాలు ఆ చెట్లు ద్వారా రైతు ఆదాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి ఆయిల్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వి శశికుమార్,ఫిల్డ్ సూపర్ వైజర్ రంగు ముత్యంరాజు,డ్రిప్ కంపెనీ సిబ్బంది సైదులు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో నేడు ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రశాం తంగా ముగిసాయి. ఒక్క నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష సెంటర్లకు చేరుకొని నోటీస్ బోర్డులపై. తమ హాల్ టికెట్ నెంబర్ చూసుకొని తమకు కేటాయించిన గదులలోకి వెళ్లారు. ఈ వేరకు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా అధికారులు సెట్టింగ్ కార్డులను ఏర్పాటు చేసి ప్రశాంతంగా నిర్వహించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-02-2024

మరో ఐదుగురు ఐఎఎస్‌ల బదిలీ

ఆదిలాబాద్ కలెక్టర్‌గా రాజర్షి షా

హైదరాబాద్,ఫిబ్రవరి28 : తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. మెదక్ కలెక్టర్‌గా రాహుల్ రాజ్, ఆదిలాబాద్ కలెక్టర్‌గా రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా స్నేహ శబరీశ్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బీహెచ్ సహదేవ్‌రావు, హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా హేమంత కేశవ పాటిల్ నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

ఔటర్‌రింగ్ టోల్ టెండర్లలో అవకతవకలు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని అధికారులకు ఆదేశించారు. మాస్టర్ ప్లాన్-2050కి అనుగుణంగా.. విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలని తెలిపారు. ఇదే సమయంలో.. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు రేడియల్ రోడ్లకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ - 2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాలను ఓ యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని.. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకు రావాలని చెప్పారు. హైదరాబాద్ ఈస్ట్ - వెస్ట్ అనే తారతమ్యాలు లేకుండా నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. కాగా, తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో వెల్లడించారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతమని.. ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రీజనల్ రింగ్ రోడ్డును త్వరలోనే తీసుకు వస్తామని పేర్కొన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైల్ సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు. త్వరలో విజన్ - 2050 దిశగా తాము ముందుకు వెళ్తున్నామని.. అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మహానగరాన్ని అర్బన్, సెమి అర్బన్, రూరల్ ఇలా 3 భాగాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని వివరించారు. అందుకు అనుగుణంగానే తాజాగా అధికారుల సమీక్షలో ఆదేశాలిచ్చారు.

ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)

సైతం అధికార డీఎంకేపై నిప్పులు చెరిగారు. డీఎంకే పనిచేయకపోవడమే కాకుండా తప్పుడు క్రెడిట్ ఆపాదించుకుంటోందని, కేంద్రం పథకాలపై వాళ్ల స్టిక్కర్లు అంటించుకున్నారని, ఇస్రో లాంచ్‌ప్యాడ్‌పై చైనా స్టిక్కర్ అంటించి క్రెడిట్ వారికి ఆపాదిస్తున్నారని విమర్శించారు. అంతరిక్ష రంగంలో భారతదేశ ప్రగతిని అంగీకరించేందుకు వాళ్లు (డీఎంకే) సిద్ధంగా లేదన్నారు. అంతరిక్ష రంగంలో భారత విజయాలను ప్రపంచానికి చాటేందుకు ఇష్టపడటం లేదని, మన శాస్త్రవేత్తలను, మన అంతరిక్ష కేంద్రాన్ని కూడా విమర్శిస్తున్నారని తప్పుపట్టారు. వాళ్లు చేసిన తప్పుదాలకు శిక్ష విధించే సరైన సమయం ఇదేనని అన్నారు. చైనా రాకెట్ యాడ్‌పై మోదీ వ్యాఖ్యలను డీఎంకే ఎంపీ కె.కనిమొళి తిప్పికొట్టారు. యాడ్ ఫోటోలో ఆర్ట్ వర్క్ చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలిదని అన్నారు. చైనాను శత్రుదేశంగా భారత్ ప్రకటించినట్టు తాను అనుకోవడం లేదని చెప్పారు. 'మన ప్రధాని చైనా ప్రధానిని ఆహ్వానించాను. కలిసి మహాబలిపురం వెళ్లారు. నిజాన్ని ఒప్పుకోవడానికి మీరు (ప్రధాని) సిద్ధంగా లేనందునే సమస్యను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మీరు చేస్తున్నారు' అని కనిమొళి వ్యాఖ్యానించారు.

హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3,500 చెరువుల డాటా ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతోఅవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లే-అవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు. హెచ్ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది. ఫైళ్లను పరిశీలించే క్రమంలో హెచ్ఎండీఏలోని ఘట్‌కేసర్, శంషాబాద్,శంకర్‌పల్లి జోన్‌లకుచెందిన ప్లానింగ్‌అధికారులు,ఏపీఓలను తమ వద్ద కు రప్పించిపలుఅనుమతులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా 2018 నుంచి 2023 వరకు పని చేసిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ హయాంలో ఇచ్చిన హై రైజ్ భవనాల అనుమతులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. ఒకవైపు విజిలెన్స్ సోదాలు కొనసాగుతుండగానే..హెచ్ఎండీఏపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.అవినీతి వ్యవ హారంపై సీఎం సీరియస్ అయ్యారు. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. విజిలెన్స్ విచారణతో నిగ్గు తేల్చాలని నిర్ణయం తీసుకున్న సీఎం.. సమీక్షలో దాడులపై ఆరా తీశారు.

రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ హవా..

సమాజ్‌వాదిపార్టీ,కాంగ్రెస్‌లు బోల్తా పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేసిందన్న ఓటమి పాలైన పార్టీలు దుమ్మెత్తిపోశాయి. సీఆర్పీఎఫ్ బలగాలతో తమ శాసన సభ్యులను బీజేపీ కిడ్నాప్ చేసి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిందని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు చేసిన ఆరోపణలతో క్రాస్ ఓటింగ్ ఏస్థాయిలో జరిగిందో అర్థమవుతోంది. పాలక పక్షమైన కాంగ్రెస్‌కు శాసనసభలో కావాల్సినంత బలమున్నప్పటికీ నిన్న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ చేశారు. వీరితో పాటు మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బీజేపీకి తోడుకావడంతో ఆ పార్టీ అభ్యర్థి గెలుపు సాధ్యమైంది. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్‌లకు చెరో 34 ఓట్లు రావడంతో డ్రా తీశారు. ఈ డ్రాలో బీజేపీ అభ్యర్థి హర్ష మహాజన్ విజయం సాధించడంతో ఉత్కంఠకు తెరపడింది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిపాలవ్వడంతో ఆ పార్టీపై రేపు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైనందున హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖవిందర్ సింగ్ సుఖు తక్షణం రాజీనామా చేయాలని మాజీ సీఎం, బీజేపీ నేత జైరాం ఠాకూర్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెజారిటీ కోల్పోయిందని ఆయన అన్నారు. తమపార్టీ బలం 25కు పెరిగిందని ఠాకూర్ ఈసందర్భంగా వెల్లడించారు.కాంగ్రెస్ పరాజయానికి సీఎం సుఖు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. ఇదిలావుండగా, కాంగ్రెస్ ఓటమితో బలంపుంజుకున్న బీజేపీ రేపు శాసనసభలో అవిశ్వాస తీర్మానం పెట్టే యోచనలో ఉంది. అదే జరిగితే కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాలలో ఒకదాన్ని కోల్పోయే పరిస్థితి దాపురించవచ్చు. మరికొద్ది నెలల్లో 56 మంది రాజ్యసభ సభ్యుల స్థానాలు ఖాళీ అవుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సం ఘం వాటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో 41 స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 15 స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరిగాయి.కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ మూడు రాష్ట్రాలకు సంబంధించి జరిగిన ఈ ఎన్నికల్లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు పోలింగ్ పూర్తి కాగా, 5గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభించారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్

హైదరాబాద్,ఫిబ్రవరి28 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాట మారుస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందని బీసీ సంక్షే సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. మొత్తం 26 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా ఐదు వేలు, పదివేల ఉద్యోగాలంటూ మోసపూరిత నాటకానికి తెరలేపుతున్నారని మండిపడ్డారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖలోని కొంత మంది అధికారుల మాటలు నమ్మి ప్రభుత్వం గుడ్డిగా ముందుకు వెళ్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే టెట్(÷ఇ÷) నిర్వహించి, పూర్తి స్థాయిలో టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ నేత ప్రధానిగా ఉండి కూడా వెనకబడిన వర్గాలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్ లు, సమాన వాటా కోసం దశా బ్దాలుగా పోరాటం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించ కుండా మోసం చేస్తుందని మండిపడ్డారు. అన్ని వర్గాలు ఆరాధించే రాముడిని తమ వాడు అన్నట్లు దేవుడిని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని, 60 శాతం బీసీలు పేదరికంలో మగ్గుతుంటే వికసిత భారత్ అంటూ ఊదరగొ డుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు అన్ని రంగాల్లో సమాన వాటా, చట్టసభల్లో, విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్‌లు, కులగణన చేపడతామని అన్ని పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చాలని డిమాండ్ చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం
సూర్యాపేటలో ఆటోను ఢీకొన్న బస్సు
ప్రమాదంలో నలుగురు అక్కడిక్కడే మృతి
ఔటర్‌పై కారు బోల్తా : ఒకరు మరణం

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె: రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం చెందారు. ఔటర్‌పై కారు బోల్తా కొట్టి ఒకరు, సూర్యాపేటలో మరో నలుగురు మృత్యువాత పడ్డారు. సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం ఉదయం మోతె సమీపంలో ఆటో, బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే.. మునగాల మండలం రామ సముద్రానికి చెందిన 15 మంది కూలీలు మోతె మండలం బురకచెర్ల గ్రామానికి మిరపకోత పనుల కోసం ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో వారు సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారి అండర్ పాస్ వంతెన వద్దకు రాగానే వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులను సూర్యాపేట ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సౌభాగ్యమ్మ అనే మహిళ చనిపోయారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు మధిర డిపోకు చెందినదిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోసు మార్టానికి పంపించారు. ప్రమాద సమయంలో ఆటోలో మొత్తం 12 మంది ఉన్నారని, వారంతా కూలీ పనుల కోసం వెళుతుండగా ప్రమాదం బారినపడ్డారని పోలీసులు తెలిపారు. మునగాల మండలం రామ సముద్రానికి చెందిన కూలీలు మోతె మండలం బుర్కచర్లలో మిరప పనులకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. క్షతగాత్రులు సూర్యాపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇకపోతే ఔటర్ రింగ్ రోడ్డుపై మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదం బుధవారం ఉదయం సంగారెడ్డి జిల్లా రామేశ్వరం బండ గ్రామ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై చోటుచేసుకుంది. మేడ్చల్ నుంచి పటాన్ చెరు వస్తున్న బ్రీజ కారు.. అదుపుతప్పి డివైడర్ మధ్యలో నుంచి దూసుకుపోయి.. పటాన్ చెరు నుంచి మేడ్చల్ వెళ్లే రోడ్డు వైపు పల్టీలు కొడుతూ బోల్తా పడింది. ఈ ఘటనలో కారు పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న పటాన్ చెరు పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో ప్రమాదానికి గురైనవారి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ప్రమాదంపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల కాలంలో ఔటర్ రింగ్ రోడ్డుపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. 23వ తేదీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు కూడా.. పటాన్ చెరు ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదానికి గురై.. ఆమె మృతి చెందిన సంగతి తెలిసిందే. అతి వేగమే రోడ్డు ప్రమాదాలకు కారణంగా పోలీసులు చెబుతున్నా.. మనుషుల ప్రాణాలు గాల్లో కలిసి పోతుండ డంతో ఆందోళన కలిగిస్తోంది.

కేంద్రానికి లొంగిపోయిన జగన్..రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు

- చంద్రబాబును లొంగదీసుకునే యత్నాలు
- దర్యాప్తు సంస్థలతో కేంద్రం దాడులు దారుణం
- సిపిఐ నేత నారాయణ ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28 : ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడో కేంద్రానికి లొంగిపోయాడని, కేంద్రం ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను వాడి విపక్షాలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 17 ఏ కత్తి పెట్టి చంద్రబాబును లొంగదీసుకోవలనే ప్రయత్నం చేస్తోందన్నారు. పిరికిపంద రాజకీయాలు చేసేవారు రాజకీయాల్లో ఉండటం సరికాదని, సొంత ప్రయోజనాలకోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టొద్దని ఆయన అన్నారు. జగన్ తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, జగన్ తన తండ్రి పేరు చెడగొట్టేందుకే పుట్టాడన్నారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాటం చేశారని, విభజన హామీలు అమలు చేయకపోయినా.. బీజేపీ కాళ్ళు పట్టుకోవడం దారుణమని నారాయణ అన్నారు.స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టకండిని హితవు పలికారు. కేంద్ర బీజేపీ సర్కార్ అడ్మినిస్ట్రేషన్ ను ఉపయోగించుకొని ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తుందని నారాయణ అన్నారు. లిక్కర్ స్కాం కేసులో అసలు నిందితులను వదిలి కేజీవ్రాల్ టీంను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. రాముడు, కృష్ణున్ని అడ్డంపెట్టుకుని ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలకు మేలు చేసి ఉంటే ఇన్ని జిమ్మిక్కులు చేయాల్సిన అవసరం వచ్చేదికాదన్నారు. 'మోదీ సర్కార్ ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను వాడి విపక్షాలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది. 17 ఏ కత్తి పెట్టి చంద్రబాబును లొంగదీసుకోవాలనే ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఎప్పుడో కేంద్రానికి లొంగిపోయాడు. రూ.45 వేల కోట్లు దోచి..11 కేసుల్లో నిందుతుడిగా ఉన్న ఆయనపై చర్యలు లేవు. పిరికిపందలు రాజకీయాల్లో ఉండటం సరికాదు, స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టొద్దు. జగన్ తన తండ్రి పేరు చెడగొట్టేందుకే పుట్టాడు. కాంగ్రెస్ సీపీఐ, సీపీఎం కలిసి బీజేపీ, చంద్రబాబు, జగన్ లకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. దేవుళ్లను కలిసే మోదీ సమస్యల్లో ఉన్న ప్రజలను ఎందుకు కలవరు? విగ్రహాలు తెచ్చానని గొప్పలు చెప్పుకునే ప్రధాని.. లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వాళ్లను ఎందుకు వెనక్కి తీసుకురాలేకపోతున్నాడో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌కు సవాల్ చేసే హక్కు లేదు

కొడంగ్‌లో ఓడినా ఎంపిగా పోటీ చేశారు
మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్య

హైదరాబాద్,ఫిబ్రవరి28 : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. తెలంగాణలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అధికార కాంగ్రెస్ , ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సవాల్ విసిరే అర్హత ముఖ్యమంత్రికి లేదని, గతంలోనూ ఓ సవాల్ చేసి రేవంత్‌రెడ్డి తోక ముడిచారని అన్నారు. తాను కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసు కుంటానని రేవంత్ చెప్పారని.. కానీ ఆ మాట తప్పారని.. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేశారని అన్నారు. ఇదే సమయంలో బాల్క సుమన్ కాంగ్రెస్ పార్టీకి ఓ సవాల్ విసిరారు. దమ్ముంటే రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించి.. పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, హామీలను నమ్మి జనం ఓటు వేస్తే.. ప్రభుత్వం వాళ్లకు శఠగోపం పెడుతోందని ఆరోపించారు. ఎన్నికల ముందు అందరికీ గృహజ్యోతి ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కోతలు పెడుతున్నారని విమర్శించారు. తెల్ల రేషన్ కార్డ్ ఉన్న వాళ్లందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని కోరారు. కోటి పది లక్షల మంది గృహ విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని పేర్కొన్నారు. కాళేశ్వరంలో బ్యారేజ్‌లు కొట్టుకుపోవాలని కుట్ర చేస్తున్నారని బాల్క సుమన్ వ్యాఖ్యానించారు. మేడిగడ్డకు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు ఎవరూ భయపడరని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జరిగిన చెల్లింపులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. అర్హులైన వారికి వెంటనే రైతుబంధు ఇవ్వాలని.. మెగా డీఎస్సీ వేయడంతో పాటు నిరుద్యోగులకు భృతి ఇవ్వాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు.

రేవంత్‌పై కెటిఆర్ వ్యాఖ్యలు

క్షమాపణలు చెప్పాలన్న కాంగ్రెస్

హైదరాబాద్,ఫిబ్రవరి28 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేటీఆర్ చిన్న మెదడు చితికిపోయి మాట్లాడుతున్నారని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ నేతలందరూ ఆసుపత్రిలో చూపించుకోవాలని దుయ్యబట్టారు. లంకె బిందెల్లాంటి రాష్ట్రాన్ని దివాళా తీసేలా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రాష్ట్ర ఖజానాని హరీష్ రావు ఖాళీ చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకి విముక్తి లభించిందని పేర్కొన్నారు. అస్తుల చిట్టాని కేసీఆర్ కుటుంబం బయటపెట్టాలని కోరారు. కేటీఆర్ క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతామని ఆమె హెచ్చరించారు. ఇదిలావుండగా.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కేటీఆర్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం అభ్యర్థిగా రేవంత్ రెడ్డిని ముందే ప్రకటించి ఉంటే, కాంగ్రెస్ పార్టీకి కనీసం 30 సీట్లు కూడా వచ్చేవి కావని కుండబద్దలు కొట్టారు. అసలు రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిలా మాట్లాడడం లేదని, అతని పాత బుద్ధులన్నీ మెల్లగా బయటకు వస్తున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తామని స్వయంగా కాంగ్రెస్ వాళ్లే ఊహించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డిలో రోషం పొడుచుకుని వస్తోందన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇటుకలతో కొడితే, తాము రాళ్లతో కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడేం చేయాలో అర్థం కావడం లేదన్నారు. ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంతో.. కేటీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

మేడిగడ్డకు కెసిఆర్ కూడా వెళ్లాలి

- కుంగిన తీరుపై ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచన

హైదరాబాద్,ఫిబ్రవరి28 : భారాస నేతల మేడిగడ్డ బ్యారేజీ పర్యటనను స్వాగతిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఇంత భారీగా అవినీతి చేసి కూడా మేడిగడ్డకు వెళ్తామంటున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ జలసౌధలో ఆయన మాట్లాడారు. 'భారాస నేతల మేడిగడ్డ పర్యటనకు సహకరించాలని అధికారులను ఆదేశించాం. వారి తీరు 'ఉల్టా చోర్..' సామెతను గుర్తు చేస్తోంది. భారాస మేడిగడ్డ పర్యటనకు కేసీఆర్ సైతం వెళ్లాలి. కుంగిన ఆనకట్ట సాక్షిగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టవద్దని నిపుణుల కమిటీ సూచించింది. కాళేశ్వరం రూపంలో రాష్ట్రంపై మోయలేని భారం మోపారు. స్వతంత్ర భారతంలో ఇంత భారీ అవినీతి గతంలో ఎన్నడూ జరగలేదు. ప్రాజెక్టుల విషయంలో భారాస సర్కారు అవినీతిని కాగ్ ఎండగట్టింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా వివరించింది' అని చెప్పారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేసిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఇంకా ప్రాజెక్టులు పూర్తి కావడానికి లక్షాల 47 వేల కోట్లు కావాలన్నారు ఉత్తమ్. కాళేశ్వరంలో 25వేల కోట్లు పనులు ఎలాంటి డీపీఆర్ లు లేకుండా అలాట్ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో 94 వేల కోట్ల రూపాయలు కాళేశ్వరం కోసం ఖర్చు చేసి ఐదేళ్లలో 160 టీఎంసీల నీళ్లను మాత్రమే లిఫ్ట్ చేశారని చెప్పారు. ఇందులో ఇరిగేషన్ కోసం వినియోగించింది కేవలం 65 టీఎంసీలే అన్నారు. బీఆర్ ఎస్ తన తప్పును కప్పి పుచ్చుకునేందుకే జిమ్మిక్కులు చేస్తుందన్నారు. మేడిగడ్డపై నిజాలు చెప్పకుండా తప్పుడు ప్రచారం చేస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ ఎస్ నేతలు మేడిగడ్డలో పర్యటిస్తామంటున్నారు.. బీఆర్ ఎస్ అవినీతికి ప్రాజెక్టు ఎలా బలైందో చూసి రావాలని మేం స్వాగతిస్తున్నామన్నారు. తంత్ర భారతంతో ఇంత అవినీతి ఎప్పుడూ జరగలేదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు ప్రాజెక్టులు డ్యామేజ్ అయ్యాయని.. ఆ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ సాధ్యం కాదని.. మేడిగడ్డ సాక్షిగా ప్రజలకు బీఆర్ ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (29-02-24)RRR_times of varha main (13-2).qxd 2/29/2024 6:15 AM Page 9

ఫ్లోర్ మిల్స్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి వైపు యువత ఆసక్తి కనబర్చడం హర్షణీయమని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగంపల్లి శివారు ధూమ్లా తండాకు చెందిన బానోత్ లీలకు పీఎంఎఫ్ బి వై స్కీం ద్వాక్రా సంఘాల ద్వారా మంజూరైన ఫ్లోర్ మిల్స్ ను రెడ్యానాయక్ ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా అంది వచ్చిన ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భర్తపురం ఉదయమ్మ కొమురెల్లి, బీసు మల్లేశం, పూలమ్మ,గంగరాజు, తాకి, అంబరీష, బిచ్చు, మల్లయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

జయ్యారం ఉన్నత పాఠశాల తనిఖీ

జిల్లా విద్యాధికారి రామారావు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రాబోయే వార్షిక పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి రామారావు సూచించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం జయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యం పలు ప్రశ్నలు వేసి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి గత సంవత్సరం తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైందని, ఈసారి వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషశ్రీ, ఉపాధ్యాయులు తేజన్నత్ రెడ్డి, ఉపేందర్, ఫిరోజ్, రామ్మోహన్ రెడ్డి, కిషన్, నవీన్, రహీ మున్నీసా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగుపల్లి శివారులో లారీ బైకు ఢీకొనగా చికిత్స పొందుతున్న ఒక్కరూ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో 28న అనంతుల నాగరాజు, అతని ఫ్రెండ్ మహేష్ వారి యొక్క బైక్ పైన వారి గ్రామం నుండి హైదరాబాద్ కు వెళ్ళుచుండగా వెలుగు పల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్నటువంటి లారీ నెంబర్ ఏపీ 39 టీవీ 6487 కల వాహనం అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి బైకుని తాకడంతో నాగరాజు, మహేష్ లకు తీవ్ర గాయాలైయ్యాయి. సూర్యాపేటలోని గవర్నమెంట్ ఆసుపత్రి లో చికిత్స చేస్తుండగా నాగరాజు మృతిచెందాడు.

తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- ఆదిలాబాద్‌లో ప్రమాదానికి గురైన విద్యార్థి
- నిముషం ఆలస్యం నిబంధనతో కొందరికి నిరాకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి28 : తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. అయితే ఆదిలాబాద్ జిల్లాలో బైక్‌పై వస్తున్న విద్యార్థి బస్సును ఢీకొని గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించడంతో పరీక్ష రాయలేకపోయాడు. బుధవారం నుంచి మొదలైన పరీక్షలు మార్చి 19 వరకు జరగనున్నాయి. ఉదయమే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్షలకు హాజరయ్యారు. వీరి కోసం ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేశారు. నిమిషం ఆలస్యం అయినా ఎగ్జామ్ హాల్ లోకి అధికారులు అనుమతించ లేదు. నిమిషం నిబంధన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది విద్యార్థులు ఎగ్జామ్ సెంటర్ నుంచి వెనుదిరిగి వెళ్లిపో యారు. కుత్బుల్లాపూర్ గాంధీ నగర్ లోని కేమ్ బ్రిడ్జ్ కళాశాల లో ఇద్దరు విద్యార్థులు నాలుగు నిమిషాలు ఆలస్యంగా రావ డంతో, కళాశాల యాజమాన్యం పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించ లేదు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట ప్రభుత్వ బాలుర కళా శాలకు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు ఇద్దరు విద్యా ర్థులు ఆలస్యంగా రావ డంతో అధికారులు అను మతించకపో వ డంతో వెనుదిరి వెళ్లారు విద్యా ర్థులు. బైంసా ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో ఎగ్జామ్‌కు అధికారులు అనుమతించకపోవడంతో వెళ్లిపో యా రు విద్యార్థులు. మొదటి, రెండో సంవత్సరాలకు కలిపి 9,80,978 మంది పరీక్ష రాయనున్నారు. మొదటి సంవ త్సరంలో 4,78,718, రెండో సంవత్సరంలో 5,02,260 మం ది హాజరు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,521 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా కాపీ కొట్టినా.. ఒక వ్యక్తికి బదులు మరో వ్యక్తి పరీక్ష రాసినా క్రిమినల్ కేసు నమోదు చేయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. విద్యార్థులు ఆయా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ మండలం వడూర్ గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ (17) ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. పరీక్ష రాసేందుకు బుధవారం ఉదయం బైక్‌పై ఇచ్చోడకు బయల్దేరాడు. మార్గమధ్యంలో హైవేపై బస్సు నిలిపి ఉండటంతో వెనుక నుంచి బైక్ ఢీకొట్టింది. దీంతో విద్యా ర్థి తలకు బలమైన గాయమైంది. స్థానికులు 108కు సమాచా రం ఇవ్వడంతో ఇచ్చోడ పీహెచ్‌సీనికి తరలించారు. అక్కడి నుం చి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

ఈసారి ఆర్‌సీబీ ఐపీఎల్ టైటిల్ గెలవాలని కోరుకుంటున్నా

కలర్‌ఫుల్ క్రికెట్ టోర్నమెంట్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైంది. మార్చి 22న ప్రారంభమయ్యే ఐపీఎల్ సీజన్-17 తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్లు తలపడనున్నాయి. తాజాగా ఈ ధనా ధన్ లీగ్‌పై మిస్టర్ ఐపీఎల్ సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ షెడ్యూల్ ప్రకటించిన మాట్లాడిన రైనా ఈసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఈసారి కప్ గెలుస్తుందని ఎదురు చూస్తున్నానన్నాడు. 'విరాట్ కోహ్లీ ఆర్‌సీబీ ట్రోఫీ గెలవాలని కోరుకుంటున్నాను. ఈ వెయిటింగ్ టైమ్ అయిపోయిందని చెప్పొచ్చు. గత సీజన్‌లో విజయం సాధించింది. అయితే ఈ ఏడాది ఇప్పటి వరకు కప్ గెలవని జట్టు చాంపియన్‌గా నిలవాలని కోరుకుంటున్నా' అని సురేశ్ రైనా చెప్పుకొచ్చాడు. గత 16 సీజన్లలో విరాట్ కోహ్లీ చాలా కష్టపడ్డాడని, కాబట్టి ఈసారి ఆర్‌సిబి జట్టు కప్ గెలిచేందుకు అర్హత ఉందని భావిస్తున్నట్లు రైనా తెలిపాడు. మరి రైనా కోరుకున్నట్లు బెంగళూరు ఈసారైనా ఐపీఎల్ కప్ కొడుతుందా? లేదా? అన్నది మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.ఐపీఎల్‌లో ట్రోఫీ గెలవాలన్న ఆర్సీబీ కల కొనసాగుతోంది. గత 16 ఏళ్లలో 3 సార్లు ఫైనల్లోకి అడుగుపెట్టిన ఆర్సీబీ.. చివరి దశలో తడబడుతోంది. 2009లో అనిల్ కుంబ్లే నాయకత్వంలో ఆర్‌సిబి జట్టు తొలిసారి ఫైనల్‌లోకి ప్రవేశించింది. కానీ ఫైనల్ మ్యాచ్‌లో డెక్కన్ ఛార్జర్స్‌పై 6 పరుగుల తేడాతో ఓడి ట్రోఫీని ముద్దాడే అవకాశాన్ని కోల్పోయింది. దీని తర్వాత 2011లో డేనియల్ వెట్టోరి నేతృత్వంలో ఫైనల్ ఆడింది. ఆ రోజు, పై 58 పరుగుల తేడాతో ఓడిపోయిన తొలిసారి ఛాంపియన్‌గా నిలిచే అవకాశాన్ని కోల్పోయింది. 2016లో విరాట్ కోహ్లి నేతృత్వంలో ఆర్‌సీబీ ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కేవలం 8 పరుగుల తేడాతో ఓడి తొలిసారి ట్రోఫీని గెలుచుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఇప్పుడు 17వ సీజన్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. కనీసం ఈసారి అయినా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్ గెలవడం ద్వారా 16 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు:

ఫాఫ్ డుప్లెసిస్ (కెప్టెన్), గ్లెన్ మాక్స్‌వెల్, విరాట్ కోహ్లి, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, దినేష్ కార్తీక్, సుయాష్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్ శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ దాగర్, విజయ్‌కుమార్ వైషాక్, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ సిరాజ్, టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, కామెరాన్ గ్రీన్, అల్జారీ జోసెఫ్, యశ్ దయాల్, టామ్ కరణ్, ఫెర్గూసన్, స్వప్నిల్ సింగ్, సౌరవ్ చౌహాన్.

ఖడ్గమృగం తెచ్చి...నన్ను సొంతం చేసుకోండి

నటి అనుపమ పరమేవ్వరన్ ఆఫర్

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ బంపరాఫర్ ఇచ్చింది. తనకు ఒక ఖడ్గమృగాన్ని తెచ్చి బహుమతిగా ఇస్తే మీ సొంతం అయిపోతానని చెప్పేసింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎందుకంటే అనుపమ లాంటి అమ్మాయి ఆఫర్ ఇస్తే ఎవరు కాదంటారు చెప్పండి. కచ్చితంగా ఆ గిఫ్ట్ కొనిచ్చేస్తారుగా. ఇంతకీ అనుపమ ఏం చెప్పింది? అసలేం జరిగింది? మలయాళ 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన అనుపమ.. 'అఆ' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'కార్తికేయ 2' తదితర చిత్రాలు చేసింది. రీసెంట్‌గా రవితేజ 'ఈగల్'లో కీలక పాత్రలో కనిపించింది. ఈమె సూపర్ హాట్‌గా నటించిన 'టిల్లూ స్క్వేర్' త్వరలో థియేటర్లలోకి రానుంది. సినిమాల సంగతి పక్కనబెడితే సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటే అనుపమ.. అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఓ ఖడ్గమృగం పిల్లకి సంబంధించిన ఓ వీడియోని పోస్ట్ చేసి, దీన్ని ఎవరైనా తనకు బహుమతిగా ఇస్తే తను వాళ్ల సొంతమైపోతానని చెప్పింది. అంటే డేటింగ్ లేదా పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా చెప్పింది. ఇప్పుడీ క్యాప్షన్‌పై ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.

గేమ్‌ఛేంజర్ విడుదలలో మరింత ఆలస్యం

ట్రిపుల్ ఆర్ సినిమాతో ఇంటర్నేషనల్ వైడ్‌గా క్రేజ్ తెచ్చుకున్న హీరో రామ్ చరణ్ తన తరువాతి సినిమాని సెన్సేషనల్ డైరక్టర్ శంకర్ గేమ్ ఛేంజర్‌తో వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ నటిస్తున్నారు. చాలా కాలంగా షూటింగ్ జరపుకుంటున్న ఈ సినిమా ఒకనొక టైంలో 2024 సంక్రాంతికి రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూశారు. అంతేకాదు ఈ సినిమా గురించి అప్డేట్స్ ఇవ్వకుంటే..ఆత్మహత్య చేసుకుంటా అంటూ బెదిరింపు లేఖలు కూడా దర్శనం ఇచ్చాయి. అయితే డైరక్టర్ శంకర్‌కు ఉన్న డిమాండ్స్ మేరకు షూటింగ్ ఇబ్బందులు, ఇంకా కొన్నిటెక్నికల్ కారణాల వల్ల సంక్రాంతికి రిలీజ్ కాకపోడంతో పాటు ఎలాంటి అప్డేట్ కూడా ఇవ్వలేదు. దీంతో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఎప్పుడనే విషయాన్ని మూవి టీమ్ సస్పెన్స్‌లో ఉంచుతూ.. షూటింగ్ మీద పోకస్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో మేకర్స్ అఫిసియల్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. అయితే,అక్టోబర్‌లో దసరా కనుకగా రిలీజ్ చేస్తారని చరణ్ ఫ్యాన్స్ అశపడ్డారు. కానీ, ఇప్పుడు అది కూడా కష్టంగా మారిందని తెలుస్తుంది. ఎందుకంటే దసరాకి ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా వస్తుండటంతో గేమ్ చేంజర్ మూవీని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేయాలనీ డిసైడ్ అయినట్లు సమాచారం. డైరెక్టర్ శంకర్..కమల్ హాసన్ ఇండియాన్ 2 కూడా తెరకెక్కిస్తుండటంతో..గేమ్ చేంజర్ లేట్ కు అసలైన కారణం అని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ వరల్డ్ వైడ్ గా ఫేమస్ అయిన చరణ్..తనదైన కోణంలో సినిమాలు తీసే శంకర్ కలిసొచ్చే ఈ సినిమా ఇండస్ట్రీ ఆల్ టైం హిట్ గా చూడాలనేది ఫ్యాన్స్ కోరిక. ఈ సినిమాను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తుండగా..బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో అంజలి, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.యస్ యస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066